జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
9000621111, 9440137451

సంపుటి 15 సంచిక 231 విశాఖపట్నం | శనివారం 07 మే 2022 | 8 పేజీలు | వెల : 5.00

## ప్రారంభమైన ఎన్నికల హడావిడి..!

విజయవాడ, మే 5, (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగు రాష్ట్రాలలో రాజకీయం సెగలు కక్కుతూ రగులుతోంది. విమర్శలు, ప్రతి విమర్శలతో పార్టీల నేతలు వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే.. రాజకీయ హడావుడి మొదలైపోయింది. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం అక్కడ ఏమైనా ఎన్నికలు జరుగుతున్నాయా అనిపించేలా ఉంది. ఈ పరిస్థితిపై తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన పొలిటికల్ టూరిజం స్పాట్ ఒక్క తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అతికినట్టుగా సరిపోతుంది. తెలంగాణలో మరో ఏడాదికిముందే ఎన్నికల వేడి రగులుకుంటే.. ఏపిలో రెండేళ్లకు ముందే రాజకీయ సెగలు రగులుతున్నాయి. తెలంగాణలో ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తోడు వైఎస్ షర్మిల పాదయాత్రలతో బిజిగా ఉన్నారు. కాంగ్రెస్, బీజేపీలలాగే షర్మిల విమర్శల టార్గెట్ కూడా తెరాసాయె. బిఎస్పిలో చేరిన మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార పార్టీపై విమర్శల వాగ్బాణాలతో రాజకీయ వేడి రగిలేందుకు తన వంతు శ్రమ పడుతున్నారు. రాష్ట్రంలో ఇక సెలబ్రిటీల పర్యటనలు జోరందుకుంటున్నాయి. బిజెపి అధ్యక్షుడు నడ్డా కూడా ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నారు. బండి సంజయ్ పాదయాత్రలో పాల్గొంటారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా రెండ్రోజుల పర్యటనకు తెలంగాణకు వస్తున్నారు. శుక్రవారం వరంగల్ సభతో పాటు, శనివారం హైదరాబాద్ లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాహుల్ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ సన్నాహక సభలూ, సమావేశాలతో క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపింది. చాలా రోజుల తరువాత తెలంగాణ కాంగ్రెస్ లో సమరోత్సాహం కనిపిస్తున్నదని పరిశీలకులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో పాదయాత్రతో ప్రజల దగ్గరకు వెళ్లారు. పార్టీ నేతలు కూడా విభేదాలు మరచి ఐక్యంగా ముందుకు సాగుతున్నారు. రాహుల్ పర్యటన తరువాత ఈ ఐక్యత ఎంతవరకు అన్నది పక్కన పెడితే ప్రస్తుతానికి మాత్రం కాంగ్రెస్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా సమష్టితత్వం కనిపిస్తున్నది. హోం మంత్రి అమిత్ షా కూడా తెలంగాణ పర్యటనకు త్వరలో రానున్నారు. మండుటెండల్లో రాజకీయ యాత్రలతో పొలిటికల్ హీట్ను మరింతగా పెంచేస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే పరిస్థితి. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే.. అధికార, విపక్షాలలో ఎన్నికల రష్ పెరిగిపోయింది.

(మిగతా 2లో..)

## వ్యవసాయ శాఖపై జగన్ సమీక్ష



తాడేపల్లి:మే 5, (ప్రజాపాలన ప్రతినిధి) : వ్యవసాయ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రైతు భరోసా, రైతులకు పంట బీమా చెల్లింపు, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ ఉపకరణాల పంపిణీ, ఖరీఫ్ సన్నద్ధత, కిసాన్ డ్రోన్లు, మిల్లెట్ పాలసీ, పంట మార్పిడి తదితర అంశాలపై సీఎం సమగ్ర సమీక్ష జరిపారు.మే 16న రైతు భరోసా, జూన్ 15 లోగా రైతులకు పంట బీమా పరిహారం. అదే నెలలో 3వేల ట్రాక్టర్లు సహా, 4014 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ చేయనున్నారు. 402 హార్వెస్టర్లను కూడా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లకు ప్రభుత్వం ఇస్తోంది. రైతు భరోసా కేంద్రాలు ఎఫ్ఏఓ చాంపియన్ అవార్డుకు ఎంపికైన నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులను సీఎం అభినందించారు. తోట బడి కార్యక్రమంలో మామిడి, అరటిపై కరదీపికను సీఎం విడుదల చేశారు. బ్యాంబు ట్రీ (వెదురు) బై ప్రొడక్ట్సను ముఖ్యమంత్రి పరిశీలించారు.

## స్మైల్ ట్రైన్ గ్రహణం మొర్రి ట్రీట్మెంట్ సెంటర్ను ప్రారంభించిన జగన్





రాష్ట్రంలో చిన్నారుల ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడంలో ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన ముందడుగు అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్ఘాటించారు. గ్రహణం మొర్రి చికిత్సను ఉచితంగా అందించేందుకు స్మైల్ ట్రైన్ ఇండియాతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్యం అయింది. (మిగతా 2లో..)

## జాబ్ మేళా నిరంతర ప్రక్రియ: విజయసాయిరెడ్డి



గుంటూరు,మే 5, (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు యువతకు అండగా నిలవాలని జాబ్ మేళాకు శ్రీకారం చుట్టామని వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. మూడు దశల్లో ఈ జాబ్ మేళా చేపట్టామని, తిరుపతి, వైజాగ్ తర్వాత నాగార్జున యూనివర్సిటీలో రేపు, ఎల్లుండి(శని,ఆది) జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. తిరుపతి, వైజాగ్ జాబ్ మేళా ల్లో 30,473 మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని పేర్కొన్నారు.ఆంధ్రా యూనివర్సిటీలో 208 కంపెనీలో జాబ్ మేళాలో పాల్గొన్నాయి. 210 కంపెనీలు నాగార్జున యూనివర్సిటీ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయి. 26289 ఉద్యోగాలు ఖాళీలున్నట్లు ఇప్పటికే కంపెనీలు ప్రకటించాయి. 97000 మంది ఈ జాబ్ మేళా కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడు జాబ్ మేళాల ద్వారా యాభై వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించాం. జాబ్ మేళా నిరంతర ప్రక్రియ అని, ఉద్యోగం రానివాళ్లు బాధపడాల్సిన అవసరం లేదని, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ ఇస్తామని" ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.

## మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కన్నుమూత



హైదరాబాద్,మే 5, (ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. హైదరాబాద్లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీకాళహస్తి నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఆయన గెలిచారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పనిచేశారు. ఆయన స్వగ్రామం శ్రీకాళహస్తి సమీపంలోని ఊరందూరు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా బొజ్జల పనిచేశారు. 1994-99లో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా ఆయన పనిచేశారు. 2014లో చంద్రబాబు క్యాబినెట్లో అటవీ శాఖ మంత్రిగా బొజ్జల పని చేశారు. 2004-09లో కాంగ్రెస్ నేత ఎస్సివి నాయుడు చేతిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఓటమి చెందారు. 2019 ఎన్నికల్లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు సుధీర్రెడ్డి శ్రీ కాళహస్తి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు.



## జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రాగా మారింది: చంద్రబాబు

అమరావతి:(ప్రజాపాలన ప్రతినిధి) సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రాగా మారిందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడేళ్లు గడుస్తున్నా ఏపీలో (మిగతా 2లో..)

## విదేశీ వస్తువుల బానిసత్వం నుంచి బయటపడండి: మోడీ



న్యూఢిల్లీ :(ప్రజాపాలన ప్రతినిధి) విదేశీ వస్తువుల పట్ల బానిసత్వ వైఖరిని విడనాడాలని, ఇండియాలో తయారైన వస్తువులను స్వీకరించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చెప్పారు. స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్టార్టప్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన JITO Connet 2022 బిజినెస్ మీట్ను వీడియో లింక్ ద్వారా శుక్రవారం ప్రారంభించిన అనంతరం మోదీ మాట్లాడుతూ, నేడు మన దేశం సాధ్యమైనంత వరకు ప్రతిభ, వ్యాపారం, సాంకేతిక పరిజ్ఞానాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. భారత దేశంలో స్టార్టప్ కల్చర్ పెరిగిందన్నారు. మన దేశంలో ప్రతి రోజూ డజన్లకొద్దీ స్టార్టప్ కంపెనీలు నమోదవుతున్నాయన్నారు. వారానికి ఓ యూనికార్న్ ఏర్పడుతోందని చెప్పారు. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్నారు. ఎగుమతుల కోసం నూతన అవకాశాలను గుర్తించాలని కోరారు. ఈ అంశాలపై స్థానిక మార్కెట్లలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఉత్పత్తుల్లో లోపాలు ఉండకూడదని, పర్యావరణంపై ఎంతమాత్రం ప్రభావం చూపకూడదని చెప్పారు.

# పోలీసులే రక్షించాలి..

## మహిళల రక్షణ ప్రభుత్వం వల్ల కాదు: పవన్ కల్యాణ్



అమరావతి, (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రంలో ప్రతి రోజు అత్యాచారాలు, మహిళలపై అఘాయిత్యాలు చోటు-చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్లలో బీ ఫార్మసీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన ఘటన, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆరేళ్ళ చిన్నారిపై అత్యాచార ఘటన గురించి తెలిసి మనసు వికలమైందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభంశుభం తెలియని పసివాళ్లపైనా, గర్భిణులపై, మానసిక పరిణతి లేనివారిపై, విద్యార్థినులపై, యువతులపై వరుసగా అఘాయిత్యాలు చోటు-చేసుకొంటు-న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిపై బాధ్యతగల ప్రతిపక్షంగా మహిళలకు రక్షణ ఇవ్వాలని, వారు ధైర్యంగా తిరిగే పరిస్థితులు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తామెక్కడా ప్రభుత్వాన్ని నిందించడం లేదని, స్పష్టంగా సూచనలు చేసున్నామని పవన్ పేర్కొన్నారు.బాధితుల వివరాలు గోప్యంగా ఉంచాలని చట్టం స్పష్టంగా చెబుతోందని, బాధితులు, వారి కుటు-ంబాల గౌరవ మర్యాదలు కాపాడాలన్న ఉద్దేశంతోనే చట్టంలో ఆ అంశాన్ని పొందుపరిచారని వివరించారు. బాధిత కుటు-ంబాలకు భరోసా ఇచ్చి, గౌరవం కాపాడి, ధైర్యం చెప్పాల్సిన పాలకులు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా తల్లితండ్రుల పెంపకాన్ని (మిగతా 2లో..)



# చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు మీద ధ్యాస పెట్టాలి

## జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్



మచిలీపట్నం: విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు మీద ధ్యాస చూపిస్తే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాళ అన్నారు. స్థానిక కృష్ణా యూనివర్సిటీ ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన మత్తు పానీయంపై కళాజాత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థి , విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. మన రాష్ట్ర ప్రభుత్వం మత్తు పానీయాలపై ఒక అవగాహన ఏర్పరచాలని , యువత చెడు మార్గంలో నడవకుండా వారి కుటుంబాలను రాష్ట్రాన్ని రక్షించుకోవాలని ఉద్దేశ్యంతో ఈ ప్రత్యేకమైన కార్యక్రమం ప్రభుత్వం నడవడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని మద్య విమోచన కమిటీ ఛైర్మెన్ గా వల్లభరెడ్డి లక్ష్మణ రెడ్డి నియమించడం ఆయన ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా 60 ఇంజినీరింగ్ కళాశాలలో , విశ్వవిద్యాలయాలలో ఈ తరహా జాతాలు ఏర్పాటుచేయడం ఎంతో శుభ పరిణామమని జాయింట్ కలెక్టర్ అన్నారు. పురాతన కాలం నాటి వైద్యులు జీర్ణ వాహిక, కేంద్ర నాడీ వ్యవస్థ మొదలైన వ్యాధులకు హిప్నోటిక్స్ , పెయిన్ కిల్లర్స్‌గా మత్తు పదార్థాలను విస్తృతంగా ఉపయోగించారని తెలిపారు. ప్రస్తుతం, మాదకద్రవ్యాలు చాలా తరచుగా ఆంకోలాజికల్ వ్యాధులు, హృదయనాళ వ్యవస్థ యొక్క వ్యాధులకు నొప్పి నివారణలుగాఉపయోగించబడుతున్నాయన్నారు. . మన దేశంలో 28 కోట్ల మంది తాగుడు ఇతర మత్తు పదార్థాల వ్యసనంకు బానిస అయ్యారని, నేటి యువతరం తల్లిదండ్రులు, సోదరుల కంటే ఇతరుల మాటలకే విలువ ఇస్తున్నారన్నారు. గతంలో చెడు అలవాట్లు చేసుకోవాలంటే , భవిష్యత్ పర్యవసనాలు గూర్చి యోచించేవారని నేడు క్షణికానందం కోసం తప్పటడుగులు వేయడానికి ఏ మాత్రం సందేహించడం లేదన్నారు. గంజాయి, నల్లమందు, గుడుంబా, హెరాయిన్, కొకైన్, చరస్ పేర్లు ఏవైనా వాటికి యువత బానిసలుగా మారిపోతున్నారని మాదక ద్రవ్యాలు ఉత్పత్తి, క్రయ విక్రయాలు, రవాణా, వాటి వాడకం పెచ్చుమీరి అదో పెద్ద వ్యాపార రంగంగా ఆవిర్భవించి మాదక ద్రవ్యాల మాఫియా దేశంలో సమాంతర స్థాయిలో వ్యాపారాన్ని నడుపుతుందంటే ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదన్నారు . మాదక ద్రవ్యాల క్రయ విక్రయాలకు, అక్రమార్జనకు మరిగినవారు ఆత్మరక్షణకో, ప్రత్యర్థలను మట్టుబెట్టడానికో ఆయుధాలు కొనుగోలు చేసి హింసోన్మాదంతో చెరరేగిపోతున్నారని ఆయన వివరించారు. చదువు మీద దృష్టి సారింది, తమను పెంచిపోషిస్తున్న తల్లిదండ్రుల మాటకు విలువిస్తూ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. సమాజం కూడా యువతపై ఎంతో నమ్మకం పెట్టుకుందని, సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా ఎదుగుతామన్న ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. విశ్వవ్యాప్తంగా వ్యాపించిన సోషల్ మీడియా వల్ల ప్రయోజనాలు ఉన్నాయని, అయితే దీనికి రెండవ వైపు నష్టాలు కూడా ఉన్నాయన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. విద్యార్థులు ఈ దశలో చెడు వ్యసనాలకు గురి కాకుండా తల్లిదండ్రులు, విద్యాసంస్థల పేరు నిలపాలని జీవితంలో మంచిగా గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థి జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను ఎదుర్కొని నిలబడినప్పుడు భవిష్యత్తులో మంచి జీవితం లభిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు మాట, గురువు మాట విని విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకుంటే మిగతా జీవితం మంచిగా జరుగుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధనతో పాటు జీవిత సత్యాలను బోధించి వారు మంచి చేయుటానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. తొలుత రంగం జట్టు సభ్యులు డప్పు వ్యాయిద్యంతో లయబద్ధంగా నృత్య ప్రదర్శనలు చేస్తూ చెడు వ్యసనాలు విడిచిపెట్టాలని ఉత్తేజ గీతాలు పాడుతూ కుర్రకారును ఉర్రుతలూగించారు. " పరువే పోతుంది ...పతనం చేస్తుంది.. ప్రాణం తీస్తుందిరా మద్యం బతుకు ఆగం చేస్తుందిరా మద్యం " అంటూ పాటలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ కె . బి . చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. రామిరెడ్డి, రాష్ట్ర మద్య విమోచన కమిటీ ఛైర్మెన్ వల్లభరెడ్డి లక్ష్మణ రెడ్డి, యూనివర్సిటీ ప్రిన్సిపాల్ , రెక్టర్ ప్రొఫెసర్ డి. సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ఈ ఎ పి సెట్ మరియు ఎంసెట్ కోచింగ్ సెంటర్



వినుకొండ మే 06 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణం మరియు నియోజకవర్గ పరిసరప్రాంతాలు లోని ఇంటర్ రెండవ సంవత్సరం పూర్తయిన విద్యార్థిని విద్యార్థులకు మన కృష్ణవేణి జూనియర్ కాలేజీ లో కృష్ణవేణి ఈ ఎ పి సెట్ మరియు ఎంసెట్ కోచింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులు లకు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా అతి తక్కువ ఫీజు తో విద్యార్థులకు అత్యుత్తమ ఫ్యాకల్టీ చే (ఎంసెట్) పరీక్షకు శిక్షణ ఇస్తున్నాము. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించే విధంగా ఏ రోజుకు ఆ రోజు ప్రాక్టీస్ పరీక్షలు నిర్వహిస్తూ స్టేట్ వైడ్ గెస్ట్ ఫ్యాకల్టీ చే కూడా శిక్షణ ఇవ్వబడును పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు అడ్వాన్స్ ఇంటర్ ఫౌండేషన్ కోర్ చెప్పబడును మ్యాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో ప్రత్యేక శ్రద్ధ చూపబడును. వివరాలకు కావూరు. సాయి కుమార్, 9966655617 బి. లింగారావు, ఫోన్ నెంబర్ 7207067800 కావున ఈ మంచి అవకాశమును వినుకొండ నియోజకవర్గ చుట్టుపక్కల తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రాగా మారింది: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క కొత్త పరిశ్రమ రాలేదని విమర్శించారు. గంజాయి, డ్రగ్స్‌కు ఏపీని అడ్డాగా మార్చారని దుయ్యబట్టారు. ఏపీలో లాటరైట్ గనులను అక్రమంగా భారతీ సిమెంట్స్‌కు జగన్‌రెడ్డి దోచిపెడుతున్నారని ఆరోపించారు. పేదల ఇంటి నిర్మాణానికి అందుబాటులో లేకుండా సిమెంట్ ధరలు పెరిగిపోయాయని తెలిపారు. "జగన్‌కు సవాల్ చేస్తున్నాం. టీడీపీ, వైసీపీ సంక్షేమంపై చర్చకు మేం సిద్ధం. మా సవాల్‌కు జగన్‌రెడ్డి సిద్ధమా" అని చంద్రబాబు సవాల్ విసిరారు.

## వాయుగుండం.. నేడు, రేపు వర్షాలు, ఈదురుగాలులు..

అమరావతి, (ప్రజాపాలన ప్రతినిధి) విదర్భ నుంచి దక్షిణ తమిళనాడు వరకు ద్రోణి గాలి నిలిపివేయడం ఇప్పుడు వాయువ్య మధ్యప్రదేశ్ నుంచి విదర్భ తెలంగాణ రాయలసీమ, అంతర్గత తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతము వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ కొనసాగుతున్నది. దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాలల ఉపరిత ఆవర్తనం మధ్య ట్రోపోయావరణం వరకు విస్తరించి కొనసాగుతోంది. దీని ప్రభావంతో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, తదుపరి 48 గంటల్లో వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలపడి వాయు గుండముగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తా ఆంధ్ర మరియు యానాం, దక్షిణ కోస్తా ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాల్లో తేలిక పాటినుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.వాయుగుండం హెచ్చరికలు మామిడి రైతాంగాన్ని కలవరపరుస్తున్నాయి. వర్షాలకు ఈదురుగాలులు తోడైతే పంట నేలరాలి మామిడి రైతాంగం ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. సీజన్ ప్రారంభంలో మామిడి తోటల్లో పూత విరబూసింది. వైరస్‌ల దాటి ఫలితంగా సగం పూత, పిందెకట్టు దశలోనే పంట నష్టం జరిగింది. రెండేళ్ల తరువాత కరోనా కష్టాలు తీరడంతో ఇప్పుడిప్పుడే మార్కెట్‌లు పుంజుకుంటున్నాయి. మామిడికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. ఉన్న కొద్దిపాటి పంటను అమ్మి సొమ్ము చేసుకుందామనుకుంటున్న తరుణంలో వాయు గుండం హెచ్చరికలు మామిడి రైతాంగాన్ని కలవరపాటుకు గురి చేస్తున్నాయి.

# ధమాల్ మన్న నిమ్మధరలు



ఏలూరు, మే 5, :ఇటీవల వరకూ ఆశాజనకంగా ఉన్న నిమ్మ ధర ప్రస్తుతం ఒక్కసారిగా పడిపోయింది. మార్చిలో కిలో రూ.180 పలికిన నిమ్మ... ఏప్రిల్‌లో రూ.వందకు తగ్గి ఇప్పుడు ఏకంగా కిలో రూ.30కు పతనం కావడంపై రైతులు లబోదిబోమంటున్నారు. పంట మార్కెట్‌కు వచ్చే సమయంలో వ్యాపారులంతా సిండికేట్‌గా మారి నిమ్మ ధర తగ్గించేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది దిగుబడి భారీగా తగ్గిపోయిందని, ధర సైతం తగ్గిపోవడంతో నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తోందని ఘొల్లుమంటు న్నారు. ముఖ్యంగా కౌలు రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు.జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాల్లో రైతులు నిమ్మ సాగు చేస్తున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏలూరు, దెందులూరు, గోపాలపురం, జంగారెడ్డిగూడెంలో నిమ్మ మార్కెట్లు ఉన్నాయి. సీజన్‌లో రోజుకు 200 లారీల వరకూ నిమ్మ ఎగుమతి జరుగుతుంది. ధర నిలకడగా ఉండడం లేదు. పంట మార్కెట్లోకి రానప్పుడు ధర ఎక్కువగా ఉంటోంది. పంట మార్కెట్‌కు వచ్చేసరికి వ్యాపారులు సిండికెట్‌గా ఏర్పడి ధర భారీగా తగ్గించేస్తున్నారు.పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు వంద నుంచి 150 బస్తాల వరకూ నిమ్మ దిగుబడి వస్తుంది. 50 కిలోలను ఒక బస్తాగా పరిగణిస్తారు. అక్టోబర్, నవంబర్, మార్చి, ఏప్రిల్, మే నెలలు ఈ పంటకు సీజన్ సమయం. ఈ ఏడాది నిమ్మ తోటలకు తెగుళ్లు సోకడంతో కాపు తగ్గిపోయింది. ఎకరాకు 20 నుంచి 50 బస్తాలలోపే దిగుబడి వస్తోంది. నిమ్మతోటకు ఎకరం ఒక్కంటికీ ఏడాదికి రూ.50 వేల కౌలు చెల్లించవలసి ఉంటుంది. ఎకరాకు రూ.50 వేలు వరకూ పెట్టుబడి అవుతుంది. అంటే కౌలు రైతులకు దాదాపు రూ.లక్ష వరకూ ఖర్చవుతుంది. ఈ ఏడాది నిమ్మ దిగుబడి తగ్గినా మొదట్లో ధర బాగుండడంతో రైతులు ఆనందపడ్డారు. ప్రసుత్తం వారి ఆనందర ఆవిరైంది. ధర ఇంకా తగ్గిపోయే పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. దిగుబడి ఉంటే ప్రస్తుత ధరతో కొంతైనా బయట పడేవారు. దిగుబడి తగ్గడం, ధర తగ్గడంతో ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారుధర అమాంతం తగ్గించి రైతుల నుంచి నిమ్మ పంటను వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లో మాత్రం నిమ్మ ధర ఏ మాత్రమూ తగ్గలేదు. డజను నిమ్మకాయలను సోమవారం రూ.వందకు విక్రయించారు. రైతులు, వినియోగదారులు నష్టపోతుండగా దళారులు భారీగా లాభపడుతున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి: ఎపిటిఎఫ్ (1938)



గుంటూరు(ప్రజాపాలన ప్రతినిధి ) :పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలనీ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) గుంటూరు జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖాదికారికి వినతి పత్రంను సమర్పించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జివి రాజు,మేకల సుబ్బారావులు తెలిపారు. గురువారం నాడు ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2009 ,ఆ తరువాత ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సర్వీసు రెగ్యులర్ %ఒ% ప్రొబేషన్ చేసి వారి సేవా పుస్తకం నందు నమోదు చేయాలనీ కోరారు. పెండింగ్‌లో నున్న మెడికల్ రీంబర్స్ మెంట్ బిల్లులు,విదేశాలకు వెళ్ళడానికి ఎన్ ఓ సి లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. 10వ తరగతి మూల్యాంకనం విధులలో 55 సంవత్సరాలు నిండిన ఉపాధ్యాయులకు ,గర్భిణి స్త్రీలు,చంటిపిల్లల తల్లులకు,దీర్ఘకాల వ్యాధులతో భాధ పడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలనీ కోరారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున మూల్యాంకనం నిర్వహించుచున్న ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.విద్యారంగం లోని నిపుణులనే ఏసీఓ లు గా నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయానంద్ ,రాష్ట్ర కౌన్సిలర్ కె.నరసింహారావు ,జిల్లా గౌరవ అధ్యక్షుడు యం.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విజయవాడ లో పార్స్ రౌండ్ టేబుల్ సమావేశానికి సర్వం సిద్ధం

### హాజరు కానున్న పార్స్ కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యరావు...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ) : బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్ ) మే 8 వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయ, అనుబంధ సంఘాలకు నామినేట్ కాబడిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, అంబేద్కర్ టివి కంటెంట్ ఓనర్ లతో సమావేశం ఏర్పాటు చేసినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్స్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యరావు,ఎపి స్టేట్ ఇంచార్జ్, కేంద్ర వర్కింగ్ కమిటీ మెంబెర్ గూడూరి సీతామహాలక్ష్మి లు ముఖ్య అతిధులు గా హాజరావ్వానున్నారన్నారు. ఈ సమావేశం లో పార్స్ మ్యానిఫెస్టో గురించి చర్చించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవాడ లోని చాంద్ కల్యాణ మండపం లో జరుగుతుందని వివరాలకు 9440137451 నెంబర్ ను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమానికి బహుజనులు పెద్ద ఎత్తున హాజరు కాగలరని పిలుపునిచ్చారు.

## రెండు నెలల్లో 4.77 లక్షల టన్నులే సేకరణ

విజయవాడ, మే 5,:రాష్ట్ర వ్యాప్తంగా రబీ ధాన్యం సేకరణ నత్తనడకన కొనసాగుతోంది. ధాన్యం సేకరణ ప్రారంభించి రెండు నెలలు పూర్తయినా ఇప్పటి వరకు 4.77 లక్షల టన్నులే ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వం సేకరించింది. దీని మొత్తం విలువ రూ.933.39 కోట్లు. రాష్ట్రంలో 221 మండలాల్లో, 1,701 ఆర్‌బికె సెంటర్లు ధాన్యం సేకరణ చేపట్టాయి. అయినప్పటికీ ధాన్యం సేకరణ ఊపందుకోవడం లేదు. ఆర్‌బికె అధికారులు, పౌరసరఫరాలశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇ-క్రాప్‌లో పంట నమోదు చేసుకున్న రైతులను అధికారులు పట్టించుకోకపోవడం వల్ల మిల్లర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీన్ని ఆసరాగా తీసుకుంటున్న మిల్లర్లు రైతులను ఇష్టారీతిన దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా.. అధికారులు మౌనం పాటిస్తున్నారు. పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ ద్వారంపూడి భాస్కరరెడ్డి మిల్లర్లకు పెద్దదిక్కుగా ఉండడంతో వారు చెలరేగిపోతున్నా.. అధికారులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని రైతులే చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించుకున్న 50 లక్షల టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ సేకరించలేకపోయింది. రబీ ధాన్యం సేకరణ కూడా ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యం 45లక్షల టన్నులు సేకరిస్తుందా, లేదా అనేది ఒక ప్రశ్న.రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.1,960 మద్దతు ధర ఇస్తున్నా... రైతుల నుంచి ఆర్‌బికె అధికారులు ధాన్యం సేకరించడంలో చొరవ చూపడం లేదు. దీనికి గల కారణం మిల్లర్లు ఆర్‌బికె అధికారులను డబ్బు, ఇతర రూపాల్లో ప్రలోభాలకు గురిచేస్తున్నారని సమాచారం. దీనివల్ల ఆర్‌బికె అధికారులు రైతులు తెచ్చిన ధాన్యానికి వంకలు పెట్టడంతో రైతులు మంచి ధర ఇచ్చేవారి కోసం ఎదురుచూస్తున్నారు. అటువంటి సమయంలో రైతులను మిల్లర్లు తమవైపు తిప్పుకుని, మద్దతు ధర ఇవ్వకుండా, క్వింటాల్‌కు రూ.100 నుంచి రూ.200 తగ్గించి ఇస్తున్నారు.రైతుల నుంచి ధాన్యం సేకరించిన ప్రభుత్వం ఆ డబ్బులను రైతుకు 21 రోజులు పూర్తయిన తర్వాత ఖాతాల్లోకి జమ చేస్తోంది. అధిక సందర్భాల్లో 21 రోజులు గడిచిన వెంటనే ఇచ్చిన దాఖలాలు తక్కువే. రెండు నుంచి మూడు నెలల సమయం గడిచినా డబ్బులు అందని పరిస్థితులూ పౌరసరఫరాలశాఖలో లేకపోలేదు. ఈ తంతు ఖరీఫ్ సీజన్‌లో జరిగింది. దీంతో రైతులు తమ అత్యవసరాలకు డబ్బులు సకాలంలో అందడం లేదని, మిల్లర్లకు ధాన్యం ఇచ్చే పరిస్థితి వస్తోంది. అనివార్యంగా రైతు దోపిడీకి గురవుతున్నాడు.

# ప్రారంభమైన ఎన్నికల హడావిడి..!

(మొదటి పేజీ తరువాయి)

విపక్షాలను చిత్తు చేయాలని అధికార పక్షాలు, అధికార పక్షంలోకి రావాలని విపక్షాలు ఇదే మంచి తరుణం...మించితే మరి దొరకదు అన్న లెవెల్లో హడావుడి చేసేస్తున్నాయి. వైకాపా వైఫల్యాలపై తెలుగుదేశం దూకుడు అధికార పార్టీని ఆత్మరక్షణలో పడేసింది. రెండేళ్లకు ముందే ఎపిలో విపక్ష టిడిపి సమరశంఖం పూరించేసింది. బాదుడే బాదుడు నినాదంలో ప్రజలలోకి వచ్చేసింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు జిల్లాల పర్యటనలతో ఎన్నికల ప్రచార శంఖారావం మోగించేశారు. కార్యకర్తల్లో భరోసా నింపేందుకు అధినేత చంద్రబాబు ఎన్నికల వార్ ప్రకటించారు. ఆయన ప్రసంగాలకు వస్తున్న ప్రజా స్పందన తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహాన్నినింపుతుంటే.. అధికార వైసీపీ క్యాడర్ లో నిరుత్సాహం గూడుకట్టుకుంటోంది.

## స్మైల్ ట్రైన్ గ్రహణం మొర్రి ట్రీట్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సర్జరీ, రీసెర్చ్ అండ్ రిహాబిలిటేషన్ ఫర్ ది డిసేబుల్డ్ లో స్మైల్ ట్రైన్ ఇండియా భాగస్వామ్యంతో అత్యాధునిక క్లెఫ్ట్ కేర్ సదుపాయం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ బాలాజీ హాస్పిటల్‌లో చిన్నారులకు అవసరమైన చికిత్స, రోగనిర్ధారణ సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం గ్రహణం మొర్రి పిల్లల ఆరోగ్య సంరక్షణకు పని చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా స్మైల్ ట్రైన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఆసియా రీజినల్ డైరెక్టర్ మమతా కారోల్ మాట్లాడుతూ ప్రభుత్వ సహాయం లేకుండా గ్రహణం మొర్రి చికిత్సలో పాలసీ స్థాయి మార్పును సాధించడం సాధ్యం కాదన్నారు. చాలా మంది పిల్లలకు పూర్తి పునరావాసం కోసం స్పీచ్ థెరపీ, ఆర్థోడాంటిక్స్, సెకండరీ సర్జికల్ విధానాలు వంటి దీర్ఘకాలిక ముఖ్యమైన సంరక్షణ అవసరమన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 35 వేల మందికి పైగా పిల్లలు గ్రహణం మొర్రితో పుడుతున్నారని పేర్కొన్నారు. చికిత్స చేయని గ్రహణం మొర్రి ఉన్న లక్షలాది మంది పిల్లలు ఒంటరిగా నివసిస్తున్నారని తెలిపారు. వారి కుటుంబాలు చీలిక సంరక్షణను భరించలేనందున తినడం, శ్వాస తీసుకోవడం, వినడం, మాట్లాడటం కష్టమవుతుందన్నారు. స్మైల్ ట్రైన్ ఇండియా స్థిరమైన మోడల్ స్థానిక వైద్య నిపుణులకు వారి స్వంత కమ్యూనిటీలలో చికిత్సను అందించడానికి శిక్షణ, సాధికారతపై దృష్టి పెడుతుందని వివరించారు. స్మైల్ ట్రైన్ ఇండియా భారతదేశం అంతటా 150పైగా భాగస్వామ్య ఆసుపత్రుల ద్వారా ఆరు లక్షల యాభై వేల మంది కంటే ఎక్కువే ఉచిత గ్రహణం మొర్రి శస్త్రచికిత్సలకు మద్దతు ఇచ్చిందన్నారు.

# పోలీసులే రక్షించాలి..

(మొదటి పేజీ తరువాయి)

తప్పుబట్టేలా మాట్లాడుతున్నారని, ఈ పరిస్థితులను చూస్తుంటే మహిళల రక్షణ గురించి పాలకులను ఎలాగూ విశ్వసించలేకపోతున్నామని పేర్కొన్నారు. అందువల్ల బాధ్యత కలిగిన పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందే ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపించి అత్యాచార ఘటనల కట్టడికి చర్యలు తీసుకోవాలి. మృగాళ్లుపట్ల కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.అసలు ఇలాంటి సంఘటనలు ఎందుకు చోటు-చేసుకొంటు-న్నాయో, ఎలా కట్టడి చేయాలనే అంశంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. విషయ తీవ్రత దృష్ట్యా.. అత్యాచార ఘటనలు ఆగని పక్షంలో హైకోర్టు సుమోటోగా తీసుకోవాలని, మహిళ రక్షణ-కై- ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆడబిడ్డలను ఎలాగూ కాపాడలేదని, తమ బిడ్డలు మృగాళ్ల బారినపడకుండా తల్లిదండ్రులే కంటికి రెప్పలా కాపాడుకోవాలని, సదా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన మహేష్.



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి: సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పదవీ బాధ్యతలు చేపట్టిన %శా%. మహేష్. సాధారణ బదిలీలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా రిపోర్ట్ చేసుకొన్న తదుపరి బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్జిందాల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసినారు. %శా%. మహేష్ 2013 డిఎస్పీ బ్యాచ్ కు చెందినవారు. గతంలో బాపట్ల సబ్ డివిజన్ , గుడివాడసబ్డివిజన్ లలో డీఎస్పీ,రాష్ట్ర%ఐ+శా%కార్యాలయంలో వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తూ సమారు 6 నెలల క్రితం అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర %ఐ+శా% కార్యాలయంలో విధులు నిర్వహిస్తు సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్గా నియమితులు అయ్యారు.బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్గా బదిలీ చేసిన గౌరవ రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాథ్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫలితాలలో ఎమ్మెస్సీ కంప్యూటర్స్ లో నాగ లక్ష్మి క్లాస్ ఫస్ట్



నరసరావుపేట.మే 6 (ప్రజాపాలన ప్రతినిధి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రకటించిన 3 సెమీస్ లో ఎమ్మెస్సీ కంప్యూటర్స్ ఫలితాలలో పి ఎన్ సి అండ్ కె ఆర్ కళాశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. ఎం. నాగలక్ష్మి 83% , ఎస్ ప్రేమిక 82% ,, ఎస్ కె షర్మిల 82% , గౌతమి 80%, ఈశ్వరమ్మ 80% మార్కులు సాధించారు. విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల సెక్రటరీ డాక్టర్ ప్రేమ్ చంద్, ట్రెజర్ అన్నపూర్ణమ్మ ,జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ కౌశిక్ ,అధ్యాపక సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు

## కృష్ణాజిల్లా ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంకట రామాంజనేయులు

మచిలీపట్నం: కృష్ణా జిల్లా అడిషినల్ (అడ్మిన్) ఎస్పి గా ఎన్ వెంకట రామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.



2012 బ్యాచ్ కు చెందిన రామాంజనేయులు గతంలో మార్కాపురం, చిత్తూరు, కదిరి సబ్ డివిజన్ లలో డీఎస్పీ గా పని చేశారు. 2021 నుండి సిఐడి విభాగంలో పనిచేస్తున్న ఆయన 2021 డిసెంబర్లో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొందారు. అప్పటినుండి డిజిపి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులును కృష్ణాజిల్లా అడిషనల్ ఎస్పీ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయులు అనంతరం జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయులుకు జిల్లా పోలీసులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఉప్పలపాడు గ్రామ సమీపంలో గల జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట మే 6 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పలపాడు జగనన్న కాలనీలో నిర్మితమవుతున్న ఇళ్లను శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఇప్పటికే ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారి ఇంటికి వెళ్ళి వారితో మాట్లాడారు. అక్కడ ఉన్న వసతులు, తాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా తో పాటు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తీసుకున్న జాగ్రత్తలపై ఆరా తీశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉప్పలపాడు లే అవుట్ వద్ద 5,100 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని తెలిపారు. 850 మంది ఇంటి పనులు ప్రారంభించారని.. 120 ఇళ్లు స్లాబ్ దశకు చేరుకోగా.. 15 కుటుంబాలు గృహ ప్రవేశం కూడా చేసి.. ఇళ్లలో ఉంటున్నారు అని తెలిపారు. ఆప్షన్ 3 లో భాగంగా ప్రభుత్వమే పేదలకు ఇళ్లు కట్టించే ఈ కార్యక్రమాన్ని నేటి నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అప్రోచ్ రోడ్డు కూడా త్వరలోనే వస్తుందని తెలిపారు. మూడు నెలల పాటు నిరంతరాయంగా పనులు జరగడానికి కావాల్సిన ఇసుక, సిమెంట్, ఇనుము అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే గృహప్రవేశం చేసిన వారికి లక్ష ఇరవై వేల రూపాయలు తన ఖాతాలో పడ్డాయి మిగిలిన వారికి కూడా లబ్ధి చేకూరుతుంది తెలిపారు. ఇళ్ల స్థలాలు వచ్చిన వారు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు, జడ్పిటిసి చిట్టిబాబు, హౌసింగ్ డీఈ, ఏఈ.. ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గడప గడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం

### శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి




నరసరావుపేట. మే 6.(ప్రజాపాలన ప్రతినిధి):వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన గడప గడపకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నరసరావుపేట నియోజక వర్గంలో నేటి నుంచి ప్రారంభిస్తున్నామని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. శుక్ర వారం సాయంత్రం 06.00 గంటలకు మండలంలోని బసికపురం గ్రామంలో గడప గడపకు వెళ్లి 3 ఏళ్ల పాలనలో జరిగిన మేలు, చేకూరిన లబ్ధి గురించి ప్రజలకు వివరించనున్నారు. నెలకి 10 సచివాలయంలో కవర్ అయ్యేలా నరసరావుపేట, రొంపిచర్ల మండలాలతో పాటు.. పట్టణంలో కూడా గడప గడప కార్యక్రమం ఉంటుంది అన్నారు. అలాగే రేపు జరగనున్న వైఎస్ఆర్సీపీ జాబ్ మేళాకు వెళ్లే వారి కోసం గుంటూరు రోడ్డులోని తమ కార్యాలయం నుంచి రెండు ఉచిత బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తిరుపతి, విశాఖ లో ఎర్పాటు చేసిన జాబ్ మేళాకు వాటికి విశేష స్పందన వచ్చిందన్నారు. శనివారం నాగార్జున యూనివర్శిటిలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లి వైఎస్ఆర్ స్మృతివనానికి సంబంధించిన జీవో విడుదలైందని రూ.19 కోట్లతో టెండర్లకు వెళు_న్నామన్నారు. మంచి కంపెనీలతోనే స్మృతి వనం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జేఎన్టీయూ కళాశాల కూడా 2023 అకడమిక్ ఇయర్ నాటికి పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. ఆటో నగర్ ను నిన్న ఏపీఐఐసీ ఎండీగా గారు పరిశీలించడం జరిగిందన్నారు. నరసరావుపేట పట్టణంలో ఫ్లై ఓవర్ డీపీఆర్ కూడా సిద్ధం అవుతుందని తెలిపారు. టీటీడీ ద్వారా పాతకోటయ్య గుడికి మెట్ల మార్గం కూడా సిద్ధం చేస్తున్నామని వివరించారు. రోప్ వే పనులు కూడా త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా సాధించడం వెనకున్న కష్టం, నరసరావుపేట కేంద్రం చేయడంలో పడిన కష్టం తమకు తెలుసు.. విమర్శలు చేసే వాళ్ళకి అవెం పట్టవని అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ పట్టణ శివారు ప్రాంతాలను మున్సిపాలిటీలో చేర్చి 2500 కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. గవర్నమెంట్ కాలేజ్ కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని, సంతగూడిపాడు గ్రామంలో ఏర్పాటు చేసే వెటర్నరి పాలటెక్నిక్ కళాశాల సైట్ ను కూ?డా చూడటం జరిగిందన్నారు. 2023 నాటికి పీజీ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్ల విస్తరణ కూడాత్వరలోనే చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.విద్యుత్ కోతలు గురించి కేంద్ర ప్రభుత్వమే స్పష్టత ఇచ్చిందని కేవలం ఒక్క రోజుకు సరిపడా బోగ్గు నిల్వలు మాత్రమే తమ వద్ద ఉన్నాయని నిన్న చేసిన ప్రకటన గురించి వివరించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రూ.24 కి యూనిట్ కొని ప్రజలకు విద్యుత్ సరఫరా చేస్తుంటే టీడీపీ నేతలు, ఎల్లో మీడియా ఇష్టానుసారం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. గ్లోబల్ ప్రచారం తప్పు.. వాస్తవాలు చెపట్లేదని ఈ దుష్టచతుష్టయం చేసే మాయను నమ్మవద్దని ప్రజల్ని కోరారు..

చంద్రబాబుపై మండిపాటు..

పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంతో చదివిస్తే మొద్దబాయిలు అవుతారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ఫారెన్లో చదివిన లోకేష్ మొద్దబ్బాయి ఎలా అయ్యారని ప్రశ్నించారు. చంద్రబాబు కొడుకు, మనవడు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవచ్చు.. పేదవారి పిల్లలు మాత్రం ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదా అని మండిపడ్డారు. లోకేష్ కి తెలుగు మాట్లడటం కూడా రాదని.. ముందు తన బిడ్డను తెలుగు నేర్పించి తర్వాత రాష్ట్ర ప్రజల పిల్లల చదువు గురించి ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లో జెడ్ పి టి సి చిట్టి బాబు పాల్గొన్నారు.

# జె ఎన్ టి యు 2023 విద్య సంవత్సరం ప్రారంభం నాటికి అందుబాటులోకి తెస్తాం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట మే 6.(ప్రజాపాలన ప్రతినిధి):2023 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జె.ఎన్.టి.యు నరసరావుపేట కళాశాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , వీసి ప్రో. జీవీఆర్ ప్రసాద్ రాజు అన్నారు. నరనరావుపేట మండలం కాకాని గ్రామంలో నిర్మితమవుతున్న %జీచీఖ% కళాశాల పనుల పర్యవేక్షణ అనంతరం గర్ల్స్ హాస్టల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి .నరనరావుపేట మండలం కాకాని గ్రామంలో నిర్మితమవుతున్న %జీచీఖ% కళాశాల పనులను వీసి ప్రో. జీవీఆర్ ప్రసాద్ రాజు తో కలిసి శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. అనంతరం నిర్మాణాల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... రూ. 32 కోట్ల తో నిర్మితమవుతున్న అకడమిక్ బ్లాక్ ను పూర్తి చేసి.. జూలై 1 నుంచి అక్కడే తరగతులు ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గతేడాది మార్చిలో పనులు ప్రారంభించామని... ఐఐటీ తరహాలో %జీచీఖ% కళాశాల ఉండాలని సీఎం గారు సూచించారని తెలిపారు. కరుణ వల్ల కొంత కాలం పనులు అయిపోయాయని, వర్షాలు డిసెంబర్ వరకు వర్షాలు బాగా పడటం వల్ల పనులు ముందుకు సగలేదని అన్నారు. 2023 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిగా కళాశాలను షిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెలా రివ్యూ చేసుకోవాలి, టార్గెట్ పూర్తయ్యేంతవరకు కష్టపడాలి అన్నారు. కళాశాల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగుతున్నాం అన్నారు. రూ. 16 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, రూ. 17 కోట్లతో రోడ్ల నిర్మాణం, రూ. 10 కోట్ల తో లాబ్స్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు, జెడ్పీటీసీ చిట్టిబాబు , కళాశాల పరిపాలన కమిటీ సభ్యులు మిట్టపల్లి కోటేశ్వర రావు , చీఫ్ ఇంజనీర్ వి శ్రీనివాసులు , కళాశాల ప్రిన్సిపాల్,



సిబ్బంది, కాకాని గ్రామ సర్పంచ్ వీరయ్య , ఉప్పలపాడు, పమిడుమర్రు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



తోటచర్ల మే 6 ప్రజాపాలన ప్రతినిధి: జగ్గయ్యపేట నియోజకవర్గం తోటచర్ల గ్రామంలో సుమారు 20 లక్షల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నా గేశ్వరరావు,తదితర గ్రామ ముఖ్యనాయకులు పాల్గొ న్నారు.

## పిఎసిఎస్ నూతన భవనానికి ఎమ్మెల్యే మొండి తోక జగన్మోహనరావు శంకుస్థాపన



కంచికచర్ల మే6ప్రజాపాలన ప్రతినిధి:మండలపరిధి లో వేములపల్లి గ్రామంలో 19.5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న పిఎసిఎస్ భవనా నికి శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు కే డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు మహేశ్వర్ రావుతో కలిసి భూమి పూజ శంకుస్థాపన చేశారు.ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 07, మే 2022

## అస్తిత్వంకోసం ఆదివాసీల ప్రశ్న!

కొన్నిసందర్భాల్లో ఆదివాసీలు అడిగే ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు సైతం విఫలమవుతుంటారు. అటువంటి ఒక ప్రశ్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాలో ఆదివాసీలు లేవనెత్తుతున్నారు. రాజ్యాంగం ఐదవ షెడ్యూలు కింద జిల్లాలో ఉన్న షెడ్యూల్డ్ గ్రామాల వారీ జాబితా కావాలని వారు అధికారులను కోరుతున్నారు. సమాచార హక్కు చట్టం కింద అధికారులు ఇచ్చిన భిన్న షెడ్యూల్డ్ గ్రామాల జాబితా సమాచారం సైతం దరఖాస్తుదార్ల అనుమానాలను మరింతగా బలపరిచేవిగా ఉన్నాయి. అధికారులు ఇచ్చిన గ్రామాల వారీ సమాచారానికి సంబంధించిన రాష్ట్రపతి ప్రకటన పత్రం కావాలని ఆదివాసీలు పట్టుబడుతున్నారు. వారు కోరిన రాజపత్రాలు ఇవ్వని కారణంగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తున్నారు. అధికార్లను నిలదీస్తున్నారు. వారి ఆందోళనలో న్యాయపర హక్కుల అంశం ఇమిడి ఉంది. సమస్య పరిష్కారానికి అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. షెడ్యూల్డ్ గ్రామాల జాబితా స్పష్టంగా లేని కారణంగా గిరిజనుల భూమిని గిరిజనేతరులు కాజేస్తున్నారు. తమ భూమి గిరిజనేతరుల ఆధీనంలో ఉందని, గిరిజన భూమి క్రమబద్ధీకరణ నిబంధన 1 %శీట% 70 కింద తిరిగి అప్పగించాలని గిరిజనులు కోరుకుంటున్నారు. కాగా ఆ భూములు షెడ్యూల్డ్ గ్రామాల వెలుపల ఉన్నట్లుగా అధికారులు చెబుతూ గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నారని పార్వతీపురం ఏజెన్సీలో ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తప్పుడు ఏజెన్సీ ప్రాంత నివాస ధ్రువీకరణ పత్రాలు పొంది గిరిజన ఉద్యోగాలు కాజేసిన గిరిజనేతరులు కూడా లేకపోలేదు. సుమారు 15మంది గిరిజనేతరులు అటువంటి తప్పుడు ధ్రువీకరణ పత్రాల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారు. 2020లో ఈ విషయంపై గిరిజన సంఘాలు చేపట్టిన ఆందోళనల పర్యవసానంగా సాలూరు తహశీల్దారు సస్పెన్షన్‌కు గురయ్యారు. అయితే ఆదివాసీలు కోరుతున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ కింద షెడ్యూల్డ్ గ్రామాల వారిగా ప్రకటించిన రాష్ట్రపతి జాబితా ఉందా అనేది మౌలిక ప్రశ్న. భారత రాజ్యాంగం 244 (1)వ అధికరణ పేరాగ్రాఫ్ (6) కింద రాష్ట్రంలో ఏ ప్రాంతాన్నయినా షెడ్యూల్డ్ ప్రాంతంగా ప్రకటించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. ఈ ప్రశ్నకు సమాధానం దొరకాలంటే చారిత్రక చట్టాల నేపథ్యం తెలుసుకోవలసిందే. షెడ్యూల్డ్ ప్రాంతంగా చెబుతున్న ప్రాంతాలు బ్రిటిష్ పాలన కాలంలో ఏజెన్సీ ప్రాంతాలుగా ఉండేవి. ప్రత్యేక న్యాయం, పన్ను వసూళ్లు కోసం బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని వెనుకబడిన ప్రాంతాలను ఉద్దేశించి గంజాం, వైజాగ్ పట్టణం జిల్లాల చట్టాన్ని 1839లో తీసుకు వచ్చింది. ఆ చట్టాన్ని రద్దుచేసి విశాఖపట్టణం, గోదావరి జిల్లాలలో కొన్ని ప్రాంతాలను పేర్కొంటూ 1874 షెడ్యూల్డ్ జిల్లాల చట్టాన్ని రూపొందించింది. స్థానిక చట్టాల విస్తరణ, కొన్ని శాసనాల వర్తింపుపై ఆంక్షలు విధించేందుకు వీలుగా అదే ఏడాది స్థానిక చట్టాల విస్తరణ చట్టం 1874లో రూపొందింది. 1874 చట్టం కింద మొదటి షెడ్యూలులో పేర్కొన్న ఏజెన్సీ ప్రాంతాలే రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ కింద రాష్ట్రపతి షెడ్యూల్డ్ ప్రాంతాలను ప్రకటిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు 1950కి ఆధారంగా నిలిచాయి. 1874 చట్టం కింద పేర్కొన్న జైపూర్ జమిందారీ, బోడేరు నది పశ్చిమ ప్రాంత గోల్కొండ కొండలు, మాడగుల 'మాలియాలు' (కొండలు/ఎత్తయిన ప్రాంతాలు), కాసిపూర్ జమిందారీ, పాచిపెంట మాలియాలు, మేరంగి జమిందారీలో మొండెంఖిల్లా, మేరంగి కొండ ముఠా, కురుపాం గుమ్మా, కొండ ముఠా, పాలకొండ కొట్టం, రామ్, కొండ ముఠా ప్రాంతాలు అప్పటి విశాఖపట్టణం షెడ్యూల్డ్ జిల్లాలో భాగం కాగా గోదావరి జిల్లాలో భద్రాచలం, రేకపల్లి తాలూకాలు, రంప ప్రాంతాలు ఉండేవి. దరిమిలా గిరిజన భూ హక్కుల కోసం ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంత భూమి బదలాయింపు చట్టం 1917 బ్రిటిష్ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఆ చట్టం కింద 'ఏజెన్సీ ప్రాంతాలు' అంటే గంజాం, విశాఖపట్టణం, గోదావరి జిల్లాలలో గల ఏజెన్సీ ప్రాంతాలుగా పేర్కొంది. ఏజెన్సీ ప్రాంతాలలో న్యాయ పరిపాలన అధికారాలు రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ 1874 చట్టం కింద 1924లో ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ నియమాలను ప్రభుత్వం రూపొందించింది. ఏజెన్సీ జిల్లా కలెక్టర్లను న్యాయపరిపాలన కోసం ప్రభుత్వ ఏజెంటుగా నియమించింది. అటువంటి ప్రత్యేక ఏజెన్సీ ప్రాంతాలను సాధారణ పాలన, చట్టాల నుంచి పాక్షికంగా మినహాయిస్తూ భారత ప్రభుత్వ చట్టం 1935 కింద ప్రభుత్వం 1937లో ఉత్తర్వు ఇచ్చింది. 1874 చట్టం కింద పేర్కొన్న ఏజెన్సీ ప్రాంతాలను సెక్షన్ 91 (భారత ప్రభుత్వ చట్టం 1935) కింద 'పాక్షిక మినహాయింపు' ప్రాంతంగా వివరణ ఇచ్చింది, వాటి పరిపాలన విధానాల గురించి సెక్షన్ 92లో వివరించింది. దేశ స్వాతంత్ర్యం అనంతరం బ్రిటిష్ కాలంలో పేర్కొన్న పాక్షిక మినహాయింపు ప్రాంతాలను రాజ్యాంగ అధికరణ 244, ఐదవ షెడ్యూల్ కింద షెడ్యూల్డ్ ప్రాంత ప్రత్యేక పరిపాలన ప్రాంతాలుగా ప్రభుత్వం తీసుకువచ్చింది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో గల ఆంధ్ర ప్రాంత పాక్షిక మినహాయింపు ప్రాంతాలను 'తూర్పు, పశ్చిమ, విశాఖపట్టణం ఏజెన్సీస్'గా పేర్కొంటూ రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత (పార్ట్%--%ఏ) 1950 ఉత్తర్వులను రాష్ట్రపతి జారీ చేశారు. గతంలో విశాఖపట్టణం ఏజెన్సీలో ఉండే లక్ష్మీపురం ఏజెన్సీ, చీడికాడ, కొంకసింగి, కుమరాపురం, కృష్ణదేవిపేట, పిచిగంటి కొత్తగూడెం, గోలుగొండపేట, గునుపూడి, గుమ్మడికొండ, శరభపలపట్నం, వాదురపల్లి, పెదజగ్గంపేట గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాల పరిధి నుంచి తొలగిస్తూ రాష్ట్రపతి 1951లో సవరణ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి 1955లో రాష్ట్రపతి మరొక సవరణ రాజ్యాంగ ఉత్తర్వు జారీ చేస్తూ, విశాఖపట్టణం ఏజెన్సీ ప్రాంతం నుంచి శరభూపతి, రామచంద్రరాజు పేట, కొండవటిపూడి అగ్రహారాలను తొలగించగా, తూర్పుగోదావరి ఏజెన్సీ పరిధి నుంచి రామచంద్రాపురం గ్రామం దాని శివారు గ్రామం పురుషోత్తపట్నం కూడా తొలగించబడింది. ఏజెన్సీ ప్రాంత 'గౌడు' ఎస్టీ వివాదంలో లేవనెత్తిన అంశంలో రాష్ట్రపతి జారీజేసిన షెడ్యూల్డ్ ప్రాంత ఉత్తర్వుల హేతుబద్ధత స్పష్టీకరిస్తూ గుండ్ల వెంకటేశ్వరరావు కేసులో రాష్ట్ర హైకోర్టు 1983లో ఉత్తర్వు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకారం శ్రీకాకుళం, విజయనగరం జిల్లా ఏజెన్సీ ప్రాంతాలు విశాఖపట్టణం ఏజెన్సీలోనే ఉన్నాయి. బ్రిటిష్ కాలం నాటి 1874 ఏజెన్సీ ప్రాంతాల ప్రకటన, వాటి ఆధారంపై తదుపరి రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు ఆధారంగానే అనేక తీర్పులు షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన భూ హక్కుల అమలు విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టు నుంచి వెలువడ్డాయి. అందువల్ల ప్రస్తుతం ఆదివాసీలు కోరుతున్న విజయనగరం జిల్లా (ప్రస్తుత పార్వతీపురం మన్యం జిల్లా) షెడ్యూల్డ్ మండల, పంచాయతీ, గ్రామాల వారీగా జాబితా రాష్ట్రపతి ఉత్తర్వులో మనకు కనబడదు. విజయనగరం జిల్లా 1979లో ఏర్పడింది. ఆంధ్ర, ఒరిస్సా ప్రాంతాలు బ్రిటిష్ కాలంలో గంజాం జిల్లాలో ఉండేవి. 1936లో ఒరిస్సా ప్రాంతం గంజాం జిల్లా నుంచి విడిపోయింది. కొన్ని ప్రాంతాలు శ్రీకాకుళం జిల్లాలో భాగమయ్యాయి. అయితే బ్రిటిష్ కాలం నుంచి ఏజెన్సీ ప్రాంతాల ప్రత్యేక పాలన నేటికీ కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతాల సరిహద్దుల లోపల ఆవాసాలు, గ్రామాలు షెడ్యూల్డ్ ప్రాంతాలుగానే ఉన్నాయి.

# ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ఠ



'మనంకష్టపడి సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని ఒక పోలీస్ రాజ్యంగా మార్చడమనేది ఊహాతీతమైన విషయం. ఆ అసంభావ్యతను సంభావ్యతగా మార్చాలని అసోం పోలీసులు ఆలోచిస్తుంటే అది వక్ర ఆలోచనే అవుతుంది..' గుజరాత్ శాసనసభ్యుడు జిగ్నేశ్ మేవానీకి బెయిల్ మంజూరు చేస్తూ బార్‌పేట సెషన్స్ కోర్టు జడ్జి అపరేశ్ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలవి. 'తప్పుడు ఎఫ్ఐఆర్' దాఖలు చేసినందుకు, 'న్యాయస్థాన ప్రక్రియను, చట్టాన్ని దుర్వినియోగం చేసినందుకు' అసోం పోలీసులను ఆయన తీవ్రంగా విమర్శించారు. పోలీసుల ప్రప్రథమ రాజ్యాంగ బాధ్యత చట్టబద్ధ పాలనకు నిబద్ధమవడమే. పోలీసులకు, ఒక చిన్న పట్టణంలోని సాహస న్యాయమూర్తి ఈ సత్యాన్నే (ఇది ప్రజాస్వామిక సత్యమే కాదు, ఒక నైతిక సత్యం కూడా) గుర్తు చేశారు. చట్టబద్ధ పాలన మనుగడ మీద మనం ఆశ కోల్పోవలసిన అవసరం లేదని ఆ న్యాయమూర్తి సత్య సంధత మనకు భరోసానిస్తోంది. బార్‌పేట జడ్జి న్యాయనిర్ణయం వెలువడిన మరుసటి రోజే దేశ రాజధానిలోని విజ్ఞాన్ భవన్‌లో అధికార ప్రముఖుల సమావేశం ఒకటి జరిగింది. ఆరు సంవత్సరాల అనంతరం జరిగిన ఆ తరహా ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కేసుల విచారణలో జాప్యం, విచారణలో ఉన్న ఖైదీల సంఖ్య పెరిగిపోవడం మొదలైన అంశాలను ప్రస్తావించడమే కాకుండా శాసన నిర్మాణ ప్రక్రియలు, కార్యనిర్వాహక వర్గ పాలనా దక్షత గురించి భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ కొన్ని ఇబ్బందికరమైన ప్రశ్నలను లేవనెత్తారు. అయితే అందరికీ తెలిసిన, ఎవరూ బయటకు మాట్లాడని ఒక అంశాన్ని ఆయన సైతం ప్రస్తావించలేదు. కేంద్రంలోని, రాష్ట్రాలలోని మన రాజకీయ నాయకులు చట్టబద్ధ పాలనను, నేర విచారణా వ్యవస్థను పూర్తిగా ధిక్కరిస్తున్న తీరుతెన్నుల గురించి సిజెఐ మాట్లాడనే లేదు. విజ్ఞాన్ భవన్ సమావేశంలో మొదటి వరుసలో కూర్చున్న వారిలో హిమంత బిశ్వ శర్మ ఒకరు. ఆయన, సర్వశక్తిమంతుడైన అసోం ముఖ్యమంత్రి. ఆయనే ఆ రాష్ట్ర హోంమంత్రి కూడా. జిగ్నేశ్ మేవానీ లాంటి ప్రతిపక్ష ఎమ్మెల్యే ఒకరిని అసోం పోలీసులు ఒక అర్ధరాత్రి ఆకస్మికంగా అరెస్ట్ చేసి, గుజరాత్ నుంచి సుదూర కోక్రాఝర్‌కు తీసుకురావడమనేది ముఖ్యమంత్రికి తెలియకుండా జరుగుతుందా? ఆ మాటకొస్తే గుజరాత్‌లో చట్టాలను అమలుపరిచే అధికారులకు తెలియకుండా ఆ పని సాధ్యమవుతుందా? ప్రధానమంత్రికి వ్యతిరేకంగా ట్వీట్ చేసిన శాసనసభ సభ్యుడికి ఒక గుణపాఠం నేర్పేందుకు బీజేపీ పాలనలో ఉన్న రెండు రాష్ట్రాలు పరస్పరం కుట్ర పన్నాయన్నది స్పష్టం. రాజకీయ ప్రతీకారాన్ని తీర్చుకునేందుకై రాజ్యాధికారాన్ని దుర్వినియోగపరిచాయి. అధికార దుర్వినియోగానికి మేవానీ అరెస్ట్ ఉదంతం కంటే స్పష్టమైన నిదర్శనం మరొకటి ఉంటుందా? ఈ విషయంలో శర్మ ఏకైక ముఖ్యమంత్రేమీ కాదు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆయన పార్టీ సహచరుడు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ కూడా అధికార దుర్వినియోగంలో ఘనాపాటీలే. పంజాబ్‌లో భగవంత్‌మాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆప్ అధినేతను విమర్శించిన వారిపై పంజాబ్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేశారు. సంభావ్య అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకై కేజ్రీవాల్ మాజీ స్నేహితుడు, తాజా శత్రువు అయిన కుమార్ విశ్వాస్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా విజ్ఞాన్ భవన్ సభలో ఉన్నారు. ఆమె ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారిపై ఎడాపెడా కేసులు దాఖలు చేస్తున్నట్టు బెంగాల్ పోలీసులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి, తమను విమర్శించే పాత్రికేయులపై దేశ ద్రోహంతో పాటు క్రిమినల్ కేసులు దాఖలు చేయడం ఒక నిత్య వ్యవహారంగా ఉంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆ సభలో లేరు. అయితే ఆయన ప్రభుత్వం సైతం విమర్శకులను బెదిరించేందుకు పోలీస్ అధికారాలను ఎలా దుర్వినియోగం చేస్తుందీ అందరికీ తెలిసిన విషయమే. నిజానికి, 'ప్రతీకార' రాజకీయాలకు పాల్పడేందుకు తమ అధికారాలను దుర్వినియోగపరచలేదని చిత్తశుద్ధితో ఏ ముఖ్యమంత్రి అయినా చెప్పగలరా? కేంద్ర ప్రభుత్వంలోని వారూ అధికార దుర్వినియోగ ఆరోపణలకు అతీతులా? కానేకాదు. సంభావ్య ప్రత్యర్థులను బెదిరించేందుకు కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోందని ప్రతిపక్షాలు పదే పదే ఆరోపిస్తూనే ఉన్నాయి. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వ పెద్దలు సమర్థంగా, ప్రభావశీలంగా ఏనాడైనా ఖండించారా? దర్యాప్తు సంస్థలు, ముఖ్యంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వానికి విధేయత చూపుతున్న వారిని వదిలివేస్తుందనే ఆరోపణలు చాలా ఉన్నాయి. దీంతో ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతుందనే కళంకం నుంచి మోదీ సర్కార్ కూడా బయటపడలేకపోతోంది. భారత రాజకీయాలలోని ఈ ప్రతీకార స్వభావం, రాజకీయ నాయకులు పోలీసధికారుల మధ్య అపవిత్ర బంధాలు కేవలం 2014లో మాత్రమే ప్రత్యక్షమవలేదు. కాలంలో వెనక్కి వెళ్ళితే ఇందిరాగాంధీ పాలనలో, ముఖ్యంగా అత్యవసర పరిస్థితి కాలంలో నుంచి ఆ ధోరణులు స్పష్టంగా కనిపిస్తాయి ఎమర్జెన్సీ అనంతరం అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమూ అధికార దుర్వినియోగ ఆరోపణలకు అతీతంగా లేదన్నది కూడా స్పష్టం. రాజకీయ నాయకుల మద్దతుతో పోలీసులు పక్షపాత వైఖరితో వ్యవహరించడం సాధారణమై పోయింది. ఇది చట్టబద్ధ పాలనను ఎంతగా అపహసించాలో అంతగా అపహసిస్తోంది. 2001లో తమిళనాడులో జయలలిత కరుణానిధి మధ్య 'యుద్ధాన్ని' గుర్తు చేసుకోండి. డిఎంకె అధినేతను పోలీసులు తెల్లవారుజామున రెండు గంటలకు పక్క మీద నుంచే బరాబరా లాక్కెళ్లి పోలీస్ వ్యాన్‌లో పడేశారు ఆయనేదో శిక్షపడిన దోషి అయినట్లు! తమిళనాడు లాంటి రాష్ట్రాలలో నాయకుల మధ్య తీవ్ర వ్యక్తిగత వైషమ్యాలు అక్కడి రాజకీయ సంస్కృతిని కలుషితం చేస్తున్నాయిబీ నిస్సిగ్గుగా ప్రతీకార చర్యలకు పాల్పడేందుకు పురిగొల్పుతున్నాయి. నాటికీ నేటికీ తేడా ఏమిటంటే అప్పుడు పరిమితంగా కనిపించే ప్రతీకార రాజకీయ సంఘటనలు ఇప్పుడు సాధారణమైపోయాయి. ఏ రాజకీయ పార్టీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. అన్నీ నైతిక భ్రష్టత్వానికి లోనైనవే. దేశంలో ఎక్కడో ఒక చోట చట్టాన్ని అమలుపరిచే సంస్థలు తమ న్యాయబద్ధమైన పరిధిని మీరి వ్యవహరించిన కేసు వెలుగులోకి రాకుండా ఒక్క వారం రోజులు కూడా గడవడం లేదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే రాజకీయ నాయకుల మద్దతుతో అవి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. జిగ్నేశ్ మేవానీ కేసే బహుశా ఇందుకొక తిరుగులేని ఉదాహరణ. మహారాష్ట్ర ముఖ్యమంత్రి అధికార నివాసం ఎదుట హనుమాన్ చాలిసాను చదువుతామని హెచ్చరించినందుకు ఎంపీ%--% ఎమ్మెల్యేలు అయిన నవనీత్ రాణా దంపతులపై దేశ ద్రోహ ఆరోపణలు బనాయించి జైలుకు పంపడం ఎలా సమర్థనీయం?

గతానికీ వర్తమానానికీ మధ్య మరో వ్యత్యాసం కూడా ఉంది. చాలా న్యాయస్థానాలు తక్షణమే నిర్ణయాలు తీసుకోవల్సిన అగత్యాన్ని ఉపేక్షిస్తున్నాయి. కేసులను సాగదీస్తున్నాయి. విచారణలో జాప్యం చేస్తున్నాయి. లేదా రాజకీయ ప్రయోజనాలను చేకూర్చే వైఖరిని అనుసరిస్తున్నాయి. అధికరణ 370ని రద్దు చేసిన తరువాత జమ్మూ-కశ్మీర్ రాజకీయవేత్తలను మూకుమ్మడిగా అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్లపై ఎలాంటి జాప్యం లేకుండా విచారణ ఎందుకు చేపట్టలేదు? 'జుమ్లా'లాంటి పదాలను ఉపయోగించడంపై విద్యార్థిక్రియాశీలి ఉమర్ ఖాలిద్‌కు సుదీర్ఘ ఉపదేశాలు చేసిన ఢిల్లీ హైకోర్టు అతని బెయిల్ పిటిషన్‌పై శీఘ్ర నిర్ణయం ఎందుకు తీసుకోలేదు? స్టార్ యాంకర్ అర్నాబ్ గోస్వామికి తక్షణమే బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు అంతగా ప్రముఖుడు కాని జర్నలిస్టు సిద్ధిఖీ కప్పాన్‌కు న్యాయ ఉపశమనం కలిగించడంలో ఎందుకు విఫలమయింది? 'ఉగ్రవాద' ఆరోపణలపై ఒక కప్పాన్‌ను ఇరవై నెలల పాటు నిర్బంధించేందుకు ఉత్తరప్రదేశ్ పోలీసులను ఎందుకు అనుమతించారు? ఇలా అయితే పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కుకు రాజ్యాంగం ఇచ్చిన హామీలపై మనం ఆశలు వదులుకోవల్సిందే కదా.

రాజ్య వ్యవస్థ దురుద్దేశంతో చేపడుతున్న చర్యలకు ఇప్పుడు పౌరుల నుంచి పటిష్ఠ ప్రతిఘటన ఏమాత్రం కనిపించడం లేదు. ఢిల్లీలోనూ, దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ అల్లర్లు సంభవించిన ప్రాంతాలలో మునిసిపల్ అధాకారులు బుల్‌డోజర్లను ఉపయోగించి గృహాలను కూల్చివేస్తున్నారు. న్యాయోచిత ప్రక్రియను ఏమాత్రం అనుసరించడం లేదు. ఈ చట్ట విరుద్ధ చర్యలపై ప్రజలు ఎందుకు ఆగ్రహించడం లేదు? ఇంత అన్యాయాన్ని రాజకీయ, వ్యక్తిగత దురభిప్రాయాల కారణంగా సమర్థిస్తున్న పౌరులు ఎంతో మంది ఉన్నారు. సామాన్య భారతీయుల విషయంలోనైనా లేక మేవానీ, నవనీత్ రాణా లాంటి రాజకీయవేత్తల విషయంలోనైనా చట్టాన్ని ఆ విధంగా నిర్భయంతో ఎట్టి పరిస్థితులలోనూ దుర్వినియోగపరచకూడదు. రాజకీయ యజమానులకు కాకుండా రాజ్యాంగానికి మాత్రమే విధేయులై ఉండి తీరాలనే విషయాన్ని పోలీసులు నిరంతరం జ్ఞాపకం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

తాజా కలం: మేవానీ కేసులో బార్‌పేట న్యాయమూర్తి తీర్పు వెలువడిన వారం రోజులలోనే అసోం హైకోర్టు ఆయన చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధించింది. ఇది అనివార్యంగా కొన్ని ప్రశ్నలకు తావిస్తున్నది: బార్‌పేట జడ్జిని బదిలీ చేయనున్నారా? మేవానీపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు మోపేందుకు సహకరించిన పోలీసధికారులను శిక్షిస్తారా లేక పదోన్నతి కల్పించనున్నారా?

# నా కళ్లలో ఏదో లోపముంది !

నా కళ్లు దేశంలోని ఆకలి చావులను చూస్తున్నాయి.
నీ కళ్లు పరమతం లోని ఆహారపు అలవాట్లను చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలోని రైతుల ఆత్మహత్యలను చూస్తున్నాయి.
నీ కళ్లు దేశంలోని 600 అడుగుల సర్దార్ వల్లభారు పటేల్ విగ్రహాన్ని చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలోని మత కలహాలను చూస్తున్నాయి.
నీ కళ్లు పటంలో లేని అఖండ బారతదేశాన్ని చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలోని మానభంగాలను చూస్తున్నాయి.
నీ కళ్లు ఆడవాళ్లు ఏ దుస్తులు ధరించాలో అని చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలో జరుగుతున్న కుల దురహంకార హత్యలను చూస్తున్నాయి.
నీ కళ్లు నీ కులం గొప్పతనాన్ని చూస్తున్నాయి.

నా కళ్లు నిర్వీర్యం అయిపోతున్న రాజ్యాంగాన్ని చూస్తున్నాయి.
నీ కళ్లు పోలింగులో ఒడిపోతున్న నీ సినిమా హీరోలను, క్రికెట్ దేవుళ్లను చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలో పెరుగుతున్న
నిరుద్యోగాన్ని చూస్తున్నాయి.
నీ కళ్లు అయోధ్యలో కట్టబోతున్న
రామాలయాన్ని చూస్తున్నాయి.



నా కళ్లు ప్రభుత్వ అసమర్థతను
ప్రశ్నించిన జెఎన్‌యు విద్యార్థుల
మీద దుర్మార్గపు దాడులను
చూస్తున్నాయి.

నీ కళ్లు ప్రశ్నించిన గొంతులు పాకిస్తాన్ మద్దతుదారులేమో అని చూస్తున్నాయి.

అవునూ....నా కళ్లలో ఏదైనా లోపముందా?

బహుశా జరుగుతున్న అన్యాయాన్ని చూసినందున నావి దేశద్రోహి కళ్లేమో !!

– అజ్ఞాత కవి

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట.మే 6 (ప్రజాపాలన ప్రతినిధి) :అకాల వర్షానికి, ఈదురు గాలులకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకొని పరిహారం చెల్లించాలని.పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు.జి వి విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి వినుకొండ నియోజకవర్గంలోని శావల్యాపురం మండలంతో పాటు పలుచోట్ల మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్ట పోయారని, బొల్లావల్లి, శావల్యాపురం ,నూజెండ్ల, ఈపూరు, వినుకొండ మండలాల్లో మిరప రైతు నష్టపోవడం జరిగిందన్నారు.లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి,ఎకరా నికి ముందస్తు కవులు 15000 చెల్లించి మొక్కజొన్న పంట సాగు చేసి చేతికంది వచ్చిన సమయంలో కోత కోసి అమ్మకానికి సిద్ధంగా ఉండగా అకాల వర్షానికి తడిసి పోవడంతో మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఏడాది తామర పురుగు ఆశించి మిరప రైతు, కౌలు రైతులు పూర్తిగా నష్టపోయారని, చివరిగా ఉన్న మిరప ను ఓసి కళ్ళల్లో వేస్తే అకాల వర్షం మింగేసి మరింత అప్పుల ఊబిలోకి నెట్ వేసిందని వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులను గుర్తించి అంచనాలు రూపొందించి బాధిత రైతులకు ప్రభుత్వం నుండి పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని చిలకలూరిపేట, పెదకూరపాడు,గురజాల, సత్తెనపల్లి ,మాచర్ల, నరసరావు పేట నియోజకవర్గంలోని గ్రామా ల్లో మొక్కజొన్న ,మిరప పంటలతో పాటు ఉద్యాన పంటలైన మామిడి, అరటి, బొప్పాయి పంటలు ఈదురు గాలులకు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పల్నాడు జిల్లా ప్రాంతంలో బుధవారం కురిసిన అకాల వర్షానికి, ఈదురు గాలులకు రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయి ఆందోళన చెందుతున్నారని, కొన్ని ప్రాంతాల్లో కౌలు రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి అకాల వర్షానికి నష్టపోయిన ఆత్మహత్యలే శరణ్యం రోధిస్తున్న పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, తామర పురుగు ఆశించి పంటలు నష్టపోయి గత రెండేళ్లుగా రైతులు సంఘటనలు ఉన్నాయన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి పంట నష్టపరిహారం చెల్లించడంతో పాటు, రైతుల వద్ద ఉన్న పంటను గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులకు, కౌలు రైతులకు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నె గంటి జీవరత్నం



నందిగామ మే6 ప్రజా పాలన ప్రతినిధి:ఉమ్మడికృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికనినంది గా మ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెకంటి జీవర త్నం మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అం దజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ డిఎం సబ్ కోర్ట్ ల పెండింగ్లో ఉన్న నిధులను త్వరగా విడుదల చేయాలని కోర్టులో లో ఉ ద్యోగుల సిబ్బంది చాలా కొరతగా ఉందని కోర్టులో ఉన్న పలు సమస్య ల మొత్తం గురించి జిల్లా జడ్జికి వివరించినారు కొత్త గా నిర్మించే కోర్టు బిల్డింగ్ విజిటింగ్ రావాలని కోరగా తప్పకుండా వస్తాను అని ఆమె తెలిపినారుఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరదబో యిన విజయ్ కుమార్ సీనియర్ న్యాయవాదులు ద ర్శి అర్జున్ మంద వజ్రయ్య కంబాలపల్లి గోపి ప్రసాద్ పాల్గొన్నారు

## వాటర్ హెడ్ ట్యాంకు వద్ద డీజిల్ జనరేటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ మే 6 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలోని వాటర్ హెడ్ ట్యాంక్ మోటార్లకు విద్యుత్తు సరఫరా అంతరాయం కలగి ప్రజలకు మంచినీరు సరఫరా చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో

శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు చొరవ తీసుకొని మున్సిపాలిటీ నిధులు 7లక్షల,50 వేల రూపాయలతో డీజిల్ జనరేటర్లు ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్, వార్డు కౌన్సిలర్ లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది,పా ల్గొ న్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



భీమవరం, మే 6 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరుగుతున్నయని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శుక్రవారం స్థానిక డి.ఎన్.ఆర్ కాలేజ్, చైతన్య జూనియర్ కాలేజీలలోని రెండు కేంద్రాల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను కలెక్టర్ పి.ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా మే 6 నుండి మే 24వ తేదీవరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని జిల్లాలో 35,542 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసే%శీ%దుకు 52 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామని తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం18,588 మంది, ద్వితీయ సంవత్సరం16,954 మంది ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 9 గంటలనుండి నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మంది డిపార్ట్మెంట్ అధికారులు, రెండు సిట్టింగ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటుచేసామని పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలుచేసేలా తగినచర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్షాకేంద్రాల వద్ద నో సెల్ ఫోన్ జోన్ గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో ఎవరైనా సెల్ ఫోనుతో పరీక్షా కేంద్రాలకు వచ్చారా అని ఆరా తీశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సెల్ ఫోనుతో పరీక్ష కేంద్రానికి వస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులతో పాటు తాగునీరు తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాడంతో పాటు ప్రశ్నపత్రాల భద్రత, పంపిణీ, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమచికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశామని వేసవి దృష్ట్యా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నమని అన్నారు. ప్రతి పరీక్షకేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు కాపీయింగ్, మాల్ ప్రాక్టీసులకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణలో ఇంకా ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైనచర్యలు తీసుకుంటామన్నారు.పరీక్షలు పూర్తి అయ్యేవరకు పరీక్ష కేంద్రాలను ర్యా%శీ%డమ్ తనిఖీలు నిర్వహించబడతాయని ఆమె అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ వెంట, తహసీల్దార్ ఎ.వి. రమణరావు, తదితరులు వున్నారు.

## క్రీడలతోనే శారీరక, మానసిక దృఢత్వం



భీమవరం, మే 6 (ప్రజాపాలన ప్రతినిధి) : క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి తోడ్పడతాయని జాయింట్ కలెక్టర్ జె.వి.మురళి అన్నారు. స్థానిక భారతీయ విద్యాభవన్ రోడ్డులోని పవనసుతా లేఅవుట్ నందు విస్సాకోడేరు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ జవాన్ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జె.వి.మురళి మాట్లాడుతూ ఏవయసు వారికైనా క్రీడలు ముఖ్యమన్నారు. దైనందిన జీవితంలో ఎదురవుతున్న ఒత్తిడిలను అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని అన్నారు. మంచి ఆరోగ్యం చేకూరాలంటే ప్రతిఒక్కరూ ఏదో ఒక క్రీడను వ్యాపకంగా పెట్టుకోవాలని తెలిపారు. క్రీడల నిర్వహణకు ముందుకు వచ్చిన విస్సాకోడేరు యూతును ఈ సందర్భంగా జెసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పి.వి.యల్ నరసింహరాజు, ఎం.పి.పి భూపతిరాజు సత్యనారాయణరాజు, సొసైటీ చైర్మన్ సామంతపూడి మద్రాజు, సర్పంచ్ బోళ్ల శ్రీను, విస్సాకోడేరు యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా యడ్లపాడు లోని శ్రీ గంగా పార్వతీ సమేత రాజేశ్వరి దేవస్థానం ఐదో వార్షికోత్సవం



చిలకలూరిపేట :ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు జంధ్యాల శ్రీ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.ఉత్సవ విగ్రహాలకు ఆలయ ఆవరణలో కల్యాణోత్సవం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శ్యామల దంపతులు, పుడమి బిల్డర్స్ అధినేత ముత్త వరపు సురేష్ బాబు, అరుణ దంపతులు కల్యాణోత్సవం లో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

## బొడ్డురాయి, శివపార్వతుల విగ్రహా మహెూత్సవ కార్యక్రమం



చిలకలూరిపేట :చిలకలూరిపేట మండలం గణేశునివారిపాలెం మరియు పంగురివారిపాలెం గ్రామంలో శ్రీ విఘ్నేశ్వరస్వామి, గోవిందనామూలు, బొడ్డురాయి, శివపార్వతుల విగ్రహా మహెూత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రిప్రత్తిపాటి పుల్లారావు , చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ , నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, ఎడ్లపాడు మండలం అధ్యక్షులు ముద్దన నాగేశ్వరావు గారు మరియు పలువురు గ్రామం నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో పాస్‌పోర్టు సేవలు... మరికొన్ని కేంద్ర ప్రభుత్వ సేవలూ ప్రజల చెంతకు



చిలకలూరిపేట : మూరుమూల పల్లెటూళ్లో బాగా చదువుకున్న చాలా మంది యువతకు విదేశాల్లో ఉద్యోగం చేయాలన్నది పెద్ద కల. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తప్పనిసరి. పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకోవడం వీరికి ప్రయాసతో కూడుకున్న పనే. దగ్గరలో ఉన్న పెద్ద పట్టణానికో, నగరానికో వెళ్లాలి. అక్కడ అన్‌లైన్‌లో ఎలాంటి తప్పుల్లేకుండా పాస్‌పోర్టుకు దరఖాస్తు (స్లాట్ బుకింగ్) చేయాలి. వీటి కోసం దళారులు ఒక్కో పాస్‌పోర్టుకు 2 నుంచి 3 వేల రూపాయలు వసూలు చేస్తారు. దరఖాస్తులో తప్పులు దొర్లితే మళ్లీ ప్రయత్నించాలి. గ్రామీణ ప్రజలకు ఇప్పుడా అవస్థలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన గ్రామ సచివాలయాల్లోనే పాస్‌పోర్టుతో పాటు పాన్‌కార్డు, రైల్వే టిక్కెట్ బుకింగ్ వంటి కొన్ని కేంద్ర ప్రభుత్వ సేవలు కూడా వీటిలో పొందవచ్చు. ఎల్‌ఐసీ ప్రీమియమూ ఇక్కడే చెల్లించొచ్చు. ఇప్పటివరకు 545 రకాల రాష్ట్ర ప్రభుత్వ సేవలు సచివాలయాల్లో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల పలు కేంద్ర ప్రభుత్వ సేవలు, మరికొన్ని కమర్షియల్ సేవలు సైతం సచివాలయాల ద్వారా పొందే ఏర్పాట్లు ప్రభుత్వం చేసింది.

ఇప్పటికే 98 మందికి పాస్‌పోర్టు సేవలు

రాష్ట్రంలో మొత్తం 15,004 గ్రామ, వార్డు సచివాలయాలున్నాయి. అన్ని సచివాయాలల్లోనూ అదనపు సర్వీసులను గ్రామ, వార్డు సచివాలయ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ సేవలపై సచివాలయానికి ఒకరికి చొప్పున సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చింది. ప్రస్తుతానికి 1,600 సచివాలయాల ద్వారా అదనపు సేవలను అందిస్తోంది. వీటికి స్పందన కూడా బాగుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే 98 మంది పాస్‌పోర్టు సేవలను వినియోగించుకున్నట్టు వెల్లడించారు. మరో 484 మంది పాన్‌కార్డు సేవలు వినియోగించుకున్నారు. సచివాలయాల్లో కొత్త సేవల గురించి 'సిటీజన్ ఔట్ రీచ్' పేరుతో ప్రతి నెలా రెండు రోజుల పాటు సచివాలయాల సిబ్బంది, వలంటీర్ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

జూన్ నుంచి మరిన్ని సచివాలయాల్లో ఆధార్ సేవలు

దాదాపు 500 సచివాలయాల్లో ఇప్పటికే ఆధార్ సేవలందుతున్నాయి. కొత్తగా మరో 2,500 సచివాలయాల్లో ప్రారంభించనుంది. జూన్ నుంచి ప్రతి 5 సచివాలయాల్లో ఒకటి చొప్పున మొత్తం 3 వేల సచివాలయాల్లో ఆధార్ సేవలు అందుబాటులోకి వసాయి. ఇందుకోసం ఒక ల్యాప్‌టాప్, ఐ%--% స్కానర్, బయోమెట్రిక్ డివైస్ తో కూడిన ఆధార్ కిట్‌లను సచివాలయాలకు ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. మే నెలాఖరుకలా ఆధార్ కిట్లు చేరతాయని అధికారులు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపుల నిర్వహణకు కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇప్పటికీ ఆధార్ నమోదు చేసుకోని వారికి నమోదు చేయిస్తామని అధికారుల తెలిపారు. ఇప్పటికే ఆధార్ నమోదు చేసుకొన్న పిల్లలకు బయోమెట్రిక్ ఆధునీకరణ వంటి సేవలను ఈ క్యాంపుల ద్వారా అందించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా అధికారులు వెల్లడించారు.

## రాసిపెట్టుకోండి.. రానున్న ఎన్నికల్లో కూడా విజయం మనదే: అంబటి రాంబాబు



సత్తెనపల్లి:ప్రజాపాలన :రానున్న ఎన్నికల్లో కూడా వైఎస్సార్ సీపీదే విజయమని, మరోసారి ముఖ్యమంత్రి జగన్, సత్తెనపల్లిలో కూడా గెలిచేది మనదేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి ఇతర నాయకులు ఆధ్వర్యంలో ధూళిపాళ్ళ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు చేయనున్న (కాలినడక ) పాదయాత్ర ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. శాసన సభ్యులు అంబటి రాంబాబు మంత్రి వర్గములో భాగస్వామ్యం అయినందుకు మొక్కు చెల్లించేందుకు నాయకులు పాదయాత్ర మొదలు పెట్టారు. ఈ యాత్రను ప్రారంభించిన అంబటి మాట్లాడుతూ గతంలో రెండుసార్లు నాయకులు పాదయాత్ర చేశారని, మళ్ళీ 2024లో కూడా చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ ,మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, సత్తెనపల్లి,ముప్పాళ్ళ రాజుపాలెం, నకరికల్లు మండల ఎం పి పి, జడ్పిటిసి సభ్యులు, మండల కన్వీనర్లు, పట్టణ కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెదేపా జిల్లా మహిళా అధ్యక్షురాలిగా డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం, మే 6 (ప్రజాపాలన ప్రతినిధి) పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ మహిళా అధ్యక్షురాలుగా నరసాపురం పట్టణానికి చెందిన మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మిని నియమించారు. గతంలో నియమించిన పసుపులేటి రత్నమాల స్థానంలో నూతన జిల్లా మహిళా అధ్యక్షురాలిగా శిరిగినీడి రాజ్యలక్ష్మిని, తెలుగునాడు విద్యార్థి విభాగం (టి.ఏన్.ఎస్.ఏఫ్) జిల్లా అధ్యక్షుడుగా తిరుమాని సుబ్రహ్మణ్యం స్థానంలో నరసాపురం నియోజకవర్గానికి చెందిన నాట్ర నరేష్ కుమార్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు .కె.అచ్చంనాయుడు జారీచేసిన ఉత్తర్వులను తెదేపా పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా సీనియర్ నేత, ఎన్ఆర్ఐ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్ బాబు, పార్టీ నేతలు రాయుడు శ్రీరాములు, పొన్నాల నాగబాబు, సంకు భాస్కరనాయుడు, కొప్పాడ రవీంద్రనాథ్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మికి అభినందనలు తెలియజేశారు.

## శ్రీ ఈశాన్య ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం సప్తమ వార్షిక మహెూత్సవంలో ప్రత్తిపాటి



చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణంలోని 9వ వార్డు లో శ్రీ ఈశాన్య ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం సప్తమ వార్షిక మహెూత్సవనికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు , చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ , నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, యడ్లపాడు మండలం అధ్యక్షులు ముద్దన నాగేశ్వరావు మరియు పార్టీ నాయకులు,వార్డు నాయకులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ



మచిలీపట్నం : మే 6, ప్రజాపాలన :బందరు నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మజ్జిగ పంపిణీ తదుపరి మినరల్ కూలింగ్ వాటర్ ప్రజల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని వేసవి అంతా చలివేంద్రాలు కొనసాగుతాయని జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, వీర మహిళలు కుమారి, ఉషారాణి, జనసేన పార్టీ నాయకులు తోట భాస్కర్, యశ్వంత్, మీర్,నరసింహ,మైఖేల్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి రీఫ్రెషర్ కోర్స్




పొన్నూరు మే06( ప్రజా పాలన ప్రతినిధి) చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డివిజన్ ఆఫ్ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్, ఇండియన్ అకడమీ ఆఫ్ సైన్సెస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి రీఫ్రెషర్ కోర్సును శుక్రవారం నుంచి ప్రారంభించామని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " సైన్స్ అకడెమీస్ రీఫ్రెషర్ కోర్స్ ఆన్ స్పెక్ట్రోస్కోపిక్ టెక్నిక్స్: న్యూ ఫాసెట్స్ ఇన్ కాంటెంపరరీ ఫీల్డ్స్ ఆఫ్ కెమికల్, మెటీరియల్ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్" అనే అంశంపై ఈ కోర్సును ప్రారంభించామన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ అకడమీ ఆఫ్ సైన్స్ కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ దిలిప్ ధవాలే మాట్లాడుతూ సైన్స్‌లో వస్తున్న నూతన ఆవిష్కరణలు సమాజాభివృద్ధికి దోహదం చేస్తున్నాయని తెలిపారు. నిత్యజీవితంలో నానో మెటీరియల్స్ పాత్ర గణనీయంగా పెరిగిందన్నారు. వెుక్కలు, ఆకులను ఉపయోగించి నానో పదార్థాలను తయారు చేయవచ్చునన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సూపర్ కెపాసిటర్‌లు, గ్లాసు పదార్థాల తయారీ అంశాల్లో ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన కోలకత్త ఐఏసీఎస్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ సైన్సెస్ ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నానోటెక్నాలజీ, నానో సైన్స్, ఎలక్ట్రో క్యాటలైనిన్, ఫోటోక్యాటలైసిస్, సెన్సార్ వంటి పరికరాలలో రోజు రోజుకు విపరీతమైన మార్పులు వచ్చి టెక్నాలజీలో వేగంగా దూసుకెళు ్తన్నాయన్నారు. అంతేకాకుండా ప్రస్తుత సాంకేతిక యుగంలో మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్‌కు కూడా ప్రాధాన్యత గణనీయంగా పెరిగిందని తెలిపారు.

మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్‌ను మరింత ప్రయోజనకరంగా సమాజానికి అందుబాటులోకి తెచ్చేందుకు శాస్త్రవేత్తలు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, కోర్సు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దేవనూరి నాగరాజు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం



పొన్నూరు మే06 (ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని చుండూరు, అమర్తలూరు, పొన్నూరు, చేబ్రోలు మండలాల వ్యవసాయ అధికారులతో శుక్రవారం పొన్నూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏ డి ఎ సి హెచ్. తిరుమలదేవి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. రాబోవు ఖరీఫ్ సాగుకు ముందస్తు పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము, పిల్లి పెసర ప్రతి ఒక్క రైతు భరోసా కేంద్రం లో అందుబాటులో ఉంచాలని ఆమె ఆదేశించారు. యూరియా, డిఎపి ఎరువులను ముందస్తుగా నిల్వలు చేసి కొరత లేకుండా జాగ్రత్త వహించాలని ఆమె సూచించారు. యాంత్రికరణ లో భాగంగా ఏడాది ప్రభుత్వం డ్రోన్లను అందుబాటులోకి తెచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు. దీనిలో భాగంగా సైన్స్ పట్టభద్రులను కూడా భాగస్వాములను చేసి వ్యవసాయ దిగుబడులను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి అధికారి తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రాలు రైతులొ అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రుణాలను వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలి



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి మే06:వ్యవసాయ రుణాలకు వడ్డీ కట్టించుకొని రెన్యువల్ చేయాలని రైతు సంఘాల సమన్వయ సమితి నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు డిమాండ్ చేశారు ఆల్ ఇండియా కిసాన్ సభ పిలుపు మేరకు ఈరోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో వ్యసాయ రుణాలను పాత పద్ధతిలో వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెంచి ఇవ్వాలని వ్యవసాయ రుణాల పై పూచీకత్తు షరతులు పూర్తిగా రద్దు చేయాలని కౌలు రైతు కార్డు పొందిన ప్రతి రైతుకు వ్యవసాయ రుణం మంజూరు చేయాలని వరుస నష్టాలతో దెబ్బతిన్న రైతుల వ్యసాయ రుణాలు రద్దు చేయాలనే డిమాండ్ తో ఒక వినతిపత్రాన్ని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ వ్యవసాయాభివృద్ధి శాఖ డిప్యూటీ మేనేజర్ కె.సాంబశివరావు కు సమర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య సమన్వయ సమితి కార్యవర్గ సభ్యులు,సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ దేశం లో 65 శాతం ప్రజలు వ్యవసాయం ద్వారా తమ కాళ్లపై తాము నిలబడి సంపద సృష్టించి దేశానికి తిండి పెడుతూ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి ద్వారా విదేశీ మారకాన్ని సంపాదించి పెడుతూ, బ్యాంకుల్లో వివిధ పథకాల డబ్బులతో పాటు రైతు కష్టార్జితాన్ని బ్యాంకుల ద్వారా లావాదేవీలు నడుపుతూ బ్యాంకుల పటిష్టతకు కృషి చేస్తున్న రైతుల రుణాల విషయంలో రైతులను ఇబ్బంది పెడుతున్న బ్యాంకు యాజమాన్యాలు, బ్యాంకుల్లో వేల కోట్లు కొల్లగొట్టి విదేశాలకు పారిపోతున్న కార్పొరేట్ కంపెనీల జోలికి పోకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ డిమాండ్లు పరిష్కరించకపోతే ఈ నెల 11న లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్.డీ.మ్) కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జరుగు ఆందోళనకు బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు,మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, మండల తెలుగు రైతు అధ్యక్షులు తుమ్మల జగన్ మోహన్ రావు రైతు నాయకులు కాకుల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో ప్రశాంతత



చిలకలూరిపేట :ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవాటు చేసుకోవాలని, దీనివల్ల జీవితంలో ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. చిలకలూరిపేట పట్టణం, తొమ్మిదో వార్డు, రజక కాలనీలో శుక్రవారం ఈశాన్య ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల వేడుక వైభవంగా జరిగింది. కార్యక్రమానికి మంత్రి విడదల రజిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావన ప్రతి ఒక్కరికి ఉండాలని చెప్పారు. దేవుడి ఆశిస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. జగనన్న ప్రభుత్వంలో పేదలందరికీ మేలు జరుగుతోందని చెప్పారు. ప్రజలే దేవుళ్లుగా తమ పాలన కొనసాగుతున్నదన్నారు. తొలుత ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని,వైస్ చైర్మన్లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వర్లు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం,పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ప్రధాన కార్యదర్శి మారుబోయిన నాగరాజు,బీసీ సెల్ అధ్యక్షుడు గుంజి వీరాంజనేయులు,రాష్ట్ర 15 వ ఆర్థిక సంఘ సభ్యులు వడితే కోట నాయక్,రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియా వలి, జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు,ఎంపీపీ దేవినేని శంకరరావు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు బత్తినేని శ్రీనివాసరావు, బొల్లెద్దు చిన్న,సొసైటీ అధ్యక్షులు తోట బ్రహ్మస్వాములు,కాట్రూ రమేష్, కౌన్సిలర్లు చింతపల్లి విల్సన్,విడదల గోపి, బేరింగ్ మౌలాలి, బిట్రా రాజేంద్ర,రమణి బాయ్, కో ఆప్షన్ సభ్యులు పొలిశెట్టి మస్తాన్,బక్షు మేస్త్రీ,వార్డ్ నాయకులు నకిరికంటి శ్రీకాంత్,దాసరి మర్థ, కృష్ణారెడ్డి,కొనిదెన కోటేశ్వరరావు, యర్రం శ్రీనివాసరెడ్డి,యలగల నాగేశ్వరరావు,చింతపల్లి రమేష్ మరియు పలువురు పాల్గొన్నారు.

## నిర్మాణ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాష



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే06: గుడివాడ మండలం మల్లాయి పాలెం వైఎస్ఆర్ జగనన్న లేఅవుట్ లో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ రంజిత్ భాష పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేసిన లక్ష్యాలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాల ప్రక్రియ జరగకపోవడంతో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులు తమ ఇళ్లను నిర్మించుకునేలా అధికారులు ప్రోత్సహించాలని కలెక్టర్ రంజిత్ భాష ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. అనంతరం వలివర్తిపాడు లోని యమ్.ఐ.జి. లే అవుట్ భూములను పరిశీలించి, గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు నిర్మాణాలలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మెగా లేఅవుట్ మాస్టర్ ప్లాన్ ను కలెక్టర్ రంజిత్ భాషా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో పద్మావతి, హౌసింగ్ డి.ఈ రామోజీ నాయక్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,ఎం.డి.ఓ. వెంకటరమణ, పలు ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై రాజీ పడొద్దు

### ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, మే 6 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో పారిశుద్ధ్య పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన పట్టణంలోని16 వ వార్డులో మునిసిపల్ చైర్ పర్సన్, స్థానిక కౌన్సిలర్, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. వార్డులోని ప్రతీ సమస్యను ఆయన స్వయంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. డ్రింకింగ్ వాటర్ సరఫరాను స్వయంగా పరిశీలించారు. ప్రజలందరికీ సమయం ప్రకారం పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని అన్నారు. అధికారులు డ్రైనేజ్ వ్యవస్థ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రజలకు ఉపయోగంగా ఉండే సిసి రోడ్ల అంచనాలు తయారుచేయాలని అన్నారు. అనంతరం వార్డు సచివాలయాన్ని పరిశీలించి వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందడంలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు కీలకంగా వ్యవహరించాలని సంక్షేమ కార్యక్రమాల వివరాలు సచివాలయం బయట పొందుపరచాలని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారం కోసం సచివాలయం వద్దకు వచ్చిన ప్రజలకు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సమస్యలతో వచ్చిన ప్రజలకు చిరునవ్వుతో సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు, పార్టీ నేతలు కావలి నాని, భూసారపు జయప్రకాష్, జయరాజ్ సింగ్, మోకా రాజు, కడలి పెద్దిరాజు, జేవీఆర్, మెర్లిన్, మల్లాడి బుజ్జి, కోటిపల్లి దోర్రయ్య, శిరం దుర్గారాజు, అబెదా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# మార్చురీ భవన్ ప్రారంభం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 06: రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ సంయుక్త ఆధ్వర్యంలో గుడివాడ పట్టణ వైకుంఠ ప్రస్థానంలో నిర్మితమైన మార్చురీ భవన్ ను మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత వల్లూరి శశికాంత్ వితరణగా సమకూర్చిన వాహనాన్ని డిస్టిక్ గవర్నర్ రామారావు ,గుడివాడ రోటరీ క్లబ్ పెద్దలకు అందచేశారు. 25 లక్షలతో మార్చురీ భవన నిర్మాణానికి సహకరించడమే కాక, 18 లక్షలతో నూతన వాహనాన్ని సమకూరుస్తూ దాత శశికాంత్ చేసిన సేవలు ఎనలేనివని రోటరీ డిస్టిక్ గవర్నర్ రామారావు కొనియాడారు.

## విజయవాడ సత్యనారాయణపురం కి చెందిన యువతి అదృశ్యం

గన్నవరంప్రజాపాలన ప్రతినిధి మే06: విజయవాడ సత్యనారాయణపురం కి చెందిన వెన్నలకంటి తనూజ(21) ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ అఖరి చదవుతుంది కళాశాల్లో ఫీజు కట్టేందుకు ఇంటి నుంచి కాలేజీ వెళ్లి తిరిగి మరల ఇంటికి రాకపోవడంతో తనూజ తల్లిదండ్రులు అత్కూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు అత్కూరు ఎస్.ఐ కిషోర్ కుమార్ తెలిపారు విద్యార్థి ఫోను సిగ్నల్ ద్వారా అరా తీయగా హైదరాబాద్ వరకు వెళ్లి అక్కడ నుంచి ఫోను స్విచ్చాఫ్ వస్తున్నట్లు ఎస్.ఐ చెప్పారు తనూజకి కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపినట్లు చెప్పారు.

# సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాల అమలు

### గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : అర్హులందరికీ సంతృప్తస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలనేది సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణపురం లోని 217, 218 వ వార్డు సచివాలయ పరిధిలో స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తితో కలిసి పర్యటించారు. తిరుమలరాజువీధి, చల్లపల్లివారి వీధి, రాణా ప్రతాప్ వీధి, సుమనం వారి వీధి, బ్రహ్మయ్యపంతులు వారి వీధి, సన్నిదానంవారి వీధి, కావూరివారి వీధి, మైలవరం జమీందార్ వారి వీధి, జి.ఎస్.రాజు రోడ్డు, శివరావు వారి వీధి, కాకరపర్తి వారి వీధులలో ప్రజల నుంచి ఫిర్యాదులు, అర్జీలు స్వీకరించారు. అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. సచివాలయాల పరిధిలో వివిధ పథకాలకు సంబంధించి అర్హుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పథకాలు వర్తించని వారికి జూన్ మాసంలో అందజేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా రోడ్లు, డ్రెయిన్లు వేయాల్సిన పరిస్థితి ఉంటే నివేదికలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య సమస్య లేకుండా నిత్యం పర్యవేక్షించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాజు, డీఈ గురునాథం, ఆర్.ఐ.(సివిల్ సప్లయిస్) లలిత, ఏఈలు వెంకటేష్, శ్రీనివాస్, డివిజన్ కోఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాస్, నాయకులు శిష్టా రామలింగమూర్తి, శనగవరపు శ్రీనివాస్, మంత్రాలయం శివ, మధు, గోపాల్, సనత్, కమ్మిలి రత్న, చాంద్, చామర్తి మూర్తి, కనపర్తి కొండ, కూనపులి ఫణి, ఘంటసాల రమేష్, సత్యనారాయణ, త్రివేణి రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి కి ఘన సన్మానం చేసిన సురేష్



పర్చూరు, మే 6, ప్రజాపాలన : పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శిగా, నియమితులైన దేవరపల్లికి చెందిన కొరటాల. సురేష్, ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ గ్రామ నాయకులతో కలిసి,ఎమ్మెల్యే ఏలూరి ని పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించారు. సురేష్ ను, ఏలూరి అభినందించారు.

## వరి గడ్డివాములు దగ్ధం.. రెండు లక్షల ఆస్తి నష్టం



పొన్నూరు మే06( ప్రజా పాలన ప్రతినిధి) :స్థానిక నిడుబ్రోలు ఎరుకల వాడ 12వ వార్డు లో గురువారం అర్ధరాత్రి సుమారు 22 ఎకరాల వరి గడ్డి వాములు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక శాఖ అధికారుల తెలిపిన వివరాల ప్రకారం 12వ వార్డు కు చెందిన ఆలూరు కళ్యాణ బాబు, మోపర్తి ఏసోబు, చిలుమూరు ప్రేమ్ చం ద్, పి రమేష్ బాబు కు చెందిన వరి గడ్డి వాములు దగ్ధమయ్యాయి. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వెళ్లి మంటలను ఆర్పారు. దీంతో పెను ప్రమాదం తప్పింది .ఈ ప్రమాదం కారణం వెనుక గుర్తుతెలియని వ్యక్తులు ఉన్నట్లు సమాచారం.

## జంటనాగుల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న వర్ల కుమార్ రాజా



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మే6: పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామం లో గణపతి,జంటనాగుల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ తెలుగదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా వారితో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు,మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మే6: టౌన్ కార్యాలయం నందు పామర్రు టౌన్ 3వ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాడిశెట్టి శ్రీను జన్మదిన సందర్భం పామర్రు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వై యస్ ఆర్ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్

## నివాళులు అర్పించిన కైలే అనిల్ కుమార్



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మే6: మండలం లోని తాడంకి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ బొర్రా చిన్న బాబు తండ్రి వైసిపి సీనియర్ నాయకులు బొర్రా వెంకటేశ్వరరావు అనారోగ్యంతో స్వర్గస్తులైనారు, వారి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## కడప హజ్ హౌస్ ప్రారంభించకపోతే హజ్ కమిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం :ముహమ్మద్ ఫతాఉల్లాహ్

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : గత ప్రభుత్వ హయాంలో 25 కోట్ల రూపాయలతో కట్టిన హజ్ హౌస్ ను వైసీపీ ప్రభుత్వం కనీసం ప్రారంభోత్సవం కూడా చేయలేక పోతుందని తెలుగు దేశం పార్టీ నాయకులు ముహమ్మద్ ఫతాఉల్లాహ్ విమర్శించారు. 34వ డివిజన్ కేదారేశ్వరపేటలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హజ్ హౌస్ లో ఉన్న మస్జిద్ లొ నమాజ్ చదివిస్టానికి ఇమామ్ మౌజన్ ను కూడా ఈ ప్రభుత్వం నియమించక ముస్లిం సమాజానికి నయవంచన చేస్తుందని అన్నారు. యూపీలోని ఆదిత్య నాథ్ యోగి ప్రభుత్వం కన్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘోరంగా తయారైందని తెలుగు దేశం పార్టీ నాయకులు ముహమ్మద్ ఫతాఉల్లాహ్ దుయ్యబట్టారు. ఒక ముస్లిం ఉప ముఖ్యమంత్రి, నలుగురు ముస్లిం శాసన సభ్యులు, నలుగురు ముస్లిం శాసన మండలి సభ్యులు, అనేకముస్లిం ఛైర్మెన్ లు ఉండి కూడా జగన్ కాళ్ళు మొక్కుతానికి తప్ప ముస్లిం సమాజానికి ఉపయోగ పడటం లేదని అన్నారు. హజ్ కమిటీ ఛైర్మెన్ గౌసులాజమ్ కు కూడా జగన్ కు పాలాభిషేకం చేయటం తప్ప వేరే పని లేదని, మాటలు తప్ప పనుల్లేవని అన్నారు. హజ్ హౌస్ ప్రారంభిద్దాం అంటే జగన్ తన పదవి ఎక్కడ పీకేస్తాడో అని గౌసులాజమ్ భయపడుతున్నాడని అన్నారు. త్వరలో హజ్ హౌస్ ను అందులో ఉన్న మస్జిద్ ను ప్రారంభించక పొతే విజయవాడ లొ ఉన్న ఉపముఖ్యమంత్రి కార్యాలయాన్ని అలాగే హజ్ కమిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో షేక్ హబీబ్, సయ్యద్ ఇమ్రాన్, తారీక్ అజీజ్, ముహమ్మద్ అఖలాక్, ఫకృద్దీన్, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు సెబ్ స్టేషన్లో అర్ధరాత్రి ఉన్నతధికారుల ఆకస్మిక తనిఖీలు




పొన్నూరు మే06( ప్రజా పాలన ప్రతినిధి) :స్థానిక పొన్నూరు పట్టణంలో ఉన్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ లో గురువారం అర్ధరాత్రి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్లో జరుగుతున్న అవకతవకలపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందటం వలన అధికారులు వచ్చి తనిఖీలు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు సెబ్ సీఐ . రమణమ్మ కార్యాలయానికి సీజ్ వేసి వెళ్లారు. సీఐ రమణమ్మ ను జిల్లా కార్యాలయానికి పిలిపించి విచారిస్తున్నట్లు సమాచారం.

## విద్యా రంగానికి బిసికమిషన్ సభ్యులు అవ్వారుముసలయ్య చేస్తున్న సేవలు చిరస్మరణీయం



చీరాల, మే 6, ప్రజాపాలన : చీరాల పట్టణంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుఏర్పరుచుకొని, మాజీ కౌన్సిలర్ గా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్గా, సీఎం.జగన్ మోహనరెడ్డికి విధేయుడుగా,ప్రస్తుత రాష్ట్ర బి.సి.కమిషన్ మెంబర్గా,ముసలయ్య చేస్తున్న మేలు విద్యార్థి లోకం మరువలేనిది. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా, 10 వ తరగతి ఉత్తీర్ణులైన చాలా మంది విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు,10 వ తరగతి తరువాత ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు తానున్నాననే మనోధైర్యాన్ని నింపుతూ, తన పరిధిలో గత 15 సంవత్సరాలుగా,ఎంసెట్ మరియు పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు,ఉచిత కోచింగ్ ఇస్తున్నారు.రాష్ట్ర బి. సి. కమిషన్ మెంబర్ గా ఉన్నప్పటికీ ప్రతి స్కూల్కి వెళ్లి విద్యార్థులకు జ్ఞాన బోధ చేస్తున్నారు.విద్యార్థుల తల్లి తండ్రులతో నేరుగా మాట్లాడి, వారికి అవగాహన కల్పించి,వారి సమ్మ తి తోనే, ఉచిత కోచింగ్ ఇస్తున్నారు.2022 సంవత్సరానికి గాను, 300 వందల మందికి ఉచిత కోచింగ్ తో పాటుగా, ఉచిత హాస్టల్ సౌక ర్యాలను కూడా అందిస్తున్నారు. కులాల, మతాలకతీతంగా అందరికీ ముసలయ్య చేస్తున్న విద్యాసేవ చిరస్మరణీయం.కత్తి కన్నా కలం మిన్న అనే నానుడిని నిజం చేస్తున్న ముసలయ్య, మరింత ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆశిద్దాం. స్వార్థంతో నిండిన సమాజంలో తాను, స్వంత ఖర్చులతో దశ-దిశా తెలియని విద్యార్థులకు, మంచిమార్గం చూపిస్తూ, కోచింగ్ దగ్గరనుంచి కాలేజీ చేర్పించి,చదువు పూర్తయ్యేవరకు, తర్వాత జాబ్ ఇప్పించేవరకు, పూర్తి బాధ్యత తానే తీసుకొని, పేద విద్యా ర్థుల అభివృద్ధికి చేయూతగా, విద్యని ఉచితంగా అందిస్తూ, నాకు దీంట్లోనే పరమానందం ఉందని, అవ్వారు ముసలయ్య పేర్కొనడం నిజంగా అభినందనీయం.

## ఇన్‌సెమి టెక్నాలజీస్‌కు సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక



చీరాల మే 6, ప్రజాపాలన : ప్రముఖ చిప్ డిజైన్ కంపెని ఇన్ సెమి టెక్నాలజీస్ కంపెనీకు, చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు 14 మంది ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావులు సంయుక్తముగా తెలియజేశారు.ఇన్ సెమి టెక్నాలజీస్ వారు 2022 సం.ఇంజినీరింగ్ పూర్తి కాబోయే విద్యార్థులకు, వర్చువల్ పద్ధతి ద్వారా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో,14 మంది విద్యార్థులు ఎంపికైనట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఇ.సి.ఇ విభాగమునుండి 14మంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థికి,రు. 4.00 లక్షల వార్షిక వేతనము, ఇతర అలవెన్సులు లభిస్తాయని, కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు.ఇన్ సెమి టెక్నాలజీస్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు, అసి.. ఇన్ చారి విభాగాధిపతి డా.డి.రాజేంద్ర ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



పర్చూరు, మే 6, ప్రజాపాలన : క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని, మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, టీడీపీ బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు నిచ్చారు.పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, నియమితు లైన షేక్.షంషుద్దీన్, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి, నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి అభినందించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. అందరిని సమన్వయం చేస్తూ, ఐక్యంగా పని చేయాలని సూచించారు. పర్చూరులో బలమైన క్యాడర్ తెలుగుదేశం పార్టీ సొంతమన్నారు.పార్టీ పటిష్ఠ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని మండల నాయకులకు సూచించారు.

## బొజ్జల మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి



పర్చూరు, మే 6, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మృతి పట్ల బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గోపాలకృష్ణారెడ్డి మృతి అత్యంత బాధాకరం అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. లాయర్గా జీవితాన్ని ప్రారంభించిన ఆయన, ఎన్టీఆర్ పిలుపు మేరకు, తెలుగుదేశం పార్టీలో చేరి,శ్రీకాళహస్తి నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వహయాంలో, మంత్రిగా పనిచేసిన ఆయన రాష్ట్ర అభివృద్ధికి, ఎనలేని కృషిచేశారని కొనియాడారు.అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలపై తక్షణం స్పందించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారన్నారు. బొజ్జల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని,ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## అధికారులకు అప్సడా చట్టం గూర్చి మరింత అవగాహన అవసరం : జిల్లా కలెక్టర్



ఆక్వా చెరువుల సాగుదారులకు అందించే విద్యుత్తు రాయితీ, రాష్ట్ర చేపల సాగు అభివృద్ధి ప్రాధికార సంస్థ (అప్సడా) కింద నమోదు చేసుకున్న చెరువుల రాయితీపై విద్యుత్ విషయమై స్పష్టమైన సమాచారం కల్గి ఉండాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వివిధ శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన డి ఎల్ ఐ సి సమావేశం నిర్వహించారు. అప్సడా చట్టం, సీడ్ యాక్ట్ , ఫీడ్ యాక్ట్ తదితర అంశాల గురించి అధికారులతో అజెండా వారీగా చర్చించారు. రిజిస్టర్ చేయించుకున్నా ఐదు ఎకరాలకు మాత్రమే రాయితీని పరిమితం చేస్తూ జీవో జారీ చేసింది. మత్స్యశాఖ సర్వే చేసి చెరువుల విస్తీర్ణం, రైతుల వివరాలు ఇప్పటికే కొంతమేర నమోదు చేసిందని అప్సడా చట్టం కింద ఆక్వా చెరువులను రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని 2020లో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని కొవిడ్ కారణంగా గడువు పొడిగిస్తూ వచ్చారని ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ లాల్ మహమ్మద్ తెలిపారు. జిల్లాలో వేల హెక్టార్లు రొయ్యల చెరువులు ఉండగా, ఇప్పటి వరకు కేవలం 19, 421 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకొన్నట్లు ఆయన తెలిపారు. ఆక్వా జోన్ లో 26, 298 ఎకరాలలో 22,326 మంది రైతులు ఉన్నారని, ఆక్వా జోన్ లో లేనివారు 19, 424 మంది రైతులు 88,764 వేల ఎకరాలలో ఆక్వా సాగు చేస్తున్నట్లు తెలిపారు.అసైన్డ్, డీకేటీ భూముల్లో చెరువులు తవ్వి రొయ్యల సాగు చేస్తున్నారని ఈ రైతులు రిజిస్టర్ చేయించుకోవడానికి ముందుకు వచ్చినా వారి పేరు మీద భూములు లేకపోవడంతో సాధ్యం కావడం లేదని ఆయన తెలిపారు. ఆక్వా రంగంలో సగానికి పైగా కౌలు రైతులే ఉన్నారని కౌలు రైతులు రిజిస్టర్ చేసుకున్న లీజు ఒప్పందం తీసుకువస్తే పేర్లు నమోదు చేయవచ్చని మత్స్యశాఖ ఉప సంచాలకులు అన్నారు. ఆక్వాకల్చర్ ప్రాంతంలో ఛైర్మెన్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను క్లియర్ చేయడం కొనసాగించడానికి అప్సడా లో లైసెన్స్ స్థితి, ఆన్‌లైన్ నివేదికల గూర్చి కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ,కొత్త ప్రాంతాలను ఆక్వా జోన్‌లలోకి చేర్చడానికి వివిధ మార్గదర్శకాలు , కార్యాచరణ ప్రణాళికలను అడిగి తెలుసుకొన్న కలెక్టర్ జిల్లాలో ఆక్వా జోన్ల స్థితి గురించి ఫిషింగ్ డెవలప్మెంట్ అధికారులను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా స్వయంగా అడిగీ తెలుసుకొన్నారు.

## బాదుడుతో బతుకులు బుగ్గి:నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.మే 6.(ప్రజా పాలన ప్రతినిధి): బాదుడే బాదుడు అనే నినాదంతో నరసరావుపేట పట్టణంలో స్థానిక 14 వ వార్డు పరిధిలోని ఖంభంపాలెంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ ప్రజా చైతన్య యాత్రలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఒక చేత్తో సంక్షేమ పథకాలు ఇస్తూ మరో చేత్తో అన్ని రకాల పన్నులు పెంచుతోందని విమర్శించారు.పేదల బతుకులు బుగ్గి చేస్తున్నారని దుయ్యబట్టారు.ఓ వైపు పెట్రోల్,డీజిల్ రేట్లు పెంచుతూ మరో వైపు విద్యుత్, ఆర్టీసీ చార్జీలు కూడా పెంచారని మండిపడ్డారు.జగన్ అస్తవ్యస్త పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి ప్రజల పై పన్నులు,ఛార్జీల మోతతో నిండా ముంచారన్నారు.ఒక ఇల్లయినా ఈ మూడేళ్లలో కట్టడా? రాష్ట్రంలో గతి మతిలేని పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు.300 యూనిట్లకు పైగా బడిన కరెంట్ వాడితే అమ్మ ఒడి పథకం కట్ అంటూ కొత్త నిబంధన తెరపైకి తెచ్చారని అన్నారు.ఈ నిబంధనలన్నీ ముందే ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు.పెంచిన ధరలను తగ్గించాలని బాదుడే బాదుడు కరపత్రాలను గడపగడపకు పంపిణీ చేశారు.ఈ ప్రజా చైతన్య యాత్రలో టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,కొట్ట కిరణ్,కుమార్,సల్మాన్ మరియు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వస్త్రదానం



కావలి మే 6ప్రజాపాలన ప్రతినిధి :టి.వి.ఎస్. ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి పట్టణములోని ముసునూరు గ్రామం వద్ద మట్టిచెట్టు దగ్గర గిరిజన కాలని (కొత్త గిరిజన కాలని)లో నివాసం ఉంటున్న నిరుపేదలకు వస్త్రదానము చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, సెక్రెటరిలు తోట. వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి. హరనాథ్, సామాజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ సొంత నిధులతో ఈ కాలనీలోని నిరుపేద గిరిజనులకు తమ శక్తి కొలది సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ వస్త్రధారణ కార్యక్రమం జరిగింది అన్నారు. అదేవిధంగా వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ బారిన పడకుండా, తగు జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యం కాపాడుకుంటూ, పనులకు వెళ్ళండని ఈ కాలనీ గిరిజనులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు, సెక్రెటరి గాదిరెడ్డి. హరనాథ్, సామాజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ అలవడుతోంది... మానసికోల్లాసం, శారీరక,మానసిక దృఢత్వం లభిస్తుంది

### పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్



నరసరావుపేట : క్రీడలతో క్రమశిక్షణ అలవాటు పడుతుం దని మానసికోల్లాసం, శారీరక మానసిక దృఢత్వం లభిస్తుందని పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఇ ఐపీఎస్ అన్నారు.నరసరావుపేటలోని స్థానిక పురపాలక క్రీడా ప్రాంగణములో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లివేసవి క్రీడా శిక్షణా శిబిరాలు – 2022లి శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యత మరియు ప్రయోజనాల గురించి అవగాహన కల్పించిన ఎస్పీ. లిఈ సందర్భంగా ఎస్పీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.క్రీడలలో పాల్గొనే వారికి సమయ పాలన,క్రమశిక్షణ,నేర్పరితనం మరియు సమయానుగుణంగా స్పందించే తత్వం అలవడుతాయని అన్నారు. ప్రపంచ మేధావి, గొప్ప శాస్త్రవేత్త ఐన్ స్టీన్ లిదృఢమైన శరీరంలో దృఢమైన ఆత్మ ఉంటుందిలి అని చెప్పినట్లు క్రీడల వలన శారీరక దృఢత్వం పెంపొంది,ఆత్మవిశ్వాసం కలుగుతుంది.మనలో ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడు మానసికంగా దృఢంగా ఉంటాం జీవితంలో ఏదైనా సాధించగలుతామని, విద్యార్థులు తమ చదువులతో పాటు రోజు తప్పనిసరిగా క్రీడలలో కూడా పాల్గొనాలి.అప్పుడే మీలో నైపుణ్యత పెంపొందుతుందని అన్నారు.మనకు ఏమి రాదు అని కూర్చోకుండా ప్రతి ఒక్కరు ఎదో ఒక క్రీడలో పాల్గొనాలి,లిసాధనే సాధ్యతే విద్యలి అన్నట్లుగా రోజు కొంచెం కొంచెం సాధన చేస్తే,గొప్ప క్రీడాకారులు అవుతారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో అందరూ పాల్గొనాలని,తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు నాగార్జున రెడ్డి ,నాగరాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వేతో తగాదాలు తొలగనున్నాయి



గోకవరం ప్రజా పాలన విలేకరి మే 6: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సమగ్ర భూ సర్వేతో గ్రామీణ ప్రాంతాల్లో భూతగాదాలు,సరిహద్దు గొడవలు పూర్తిగా తొలగనున్నాయని గోకవరం తహసిల్దార్ కంగల పోసిబాబు అన్నారు. శుక్రవారం గోకవరం మండలంలోని కొత్తపల్లి సమీపంలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో సర్వే సిబ్బందితో కలిసి ఆధునిక పరిజ్ఞానంతో తయారుచేసిన డ్రోన్లతో సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ,ఈ డ్రోన్ల సహాయంతో అతి తక్కువ సమయంలోనే అత్యధిక భూభాగాన్ని సర్వే చేసి, హద్దులను గుర్తించగలమని అన్నారు.కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరి శ్రీరంగ రమేష్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఎంపీడీవో కె కిషోర్ కుమార్ ఎక్స్ జెడ్పీటీసీ గుల్లా ఏడుకొండలు,మండల సర్వేయర్ ఎం.బి.కే మోహన్,గోకవరం గ్రామ రెవెన్యూ అధికారులు వివిధ గ్రామాల సర్వేయర్లు పాల్గొన్నారు.



## ఫైనల్ గా రానా మూవీ నుంచి అప్ డేట్ వచ్చేస్తోంది!




గత కొన్ని నెలలుగా కరోనా కారణంగా రిలీజ్ లు వాయిదా పడిన చిత్రాలన్నీ థియేటర్లకు క్యూ కడుతున్నాయి. ఇందులో పాన్ ఇండియా మూవీస్ నుంచి చిన్న చిత్రాల వరకు ప్రతీ సినిమా కరోనా కారణంగా థియేటర్లలోకి రాలేకపోయి. అయితే ఇటీవల పరిస్థితుల్లో మార్పులు సంభవించడంతో భారీ చిత్రాలు పాన్ ఇండియా మూవీస్.. చిన్న చిత్రాలు ఇలా వరుసగా థియేటర్ల బాట పట్టేశాయి. అయితే ఒకే ఒక్క సినిమా మాత్రం ఇప్పటికి రిలీజ్ కాలేదు. అలాగే ఆ సినిమా నుంచి ఎలాంటి అప్ డేట్ కూడా బయటికి రాలేదు.అదే రానా హీరోగా నటించిన విరాటపర్వం. వేణు ఊడుగుల డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఉత్తర తెలంగాణలో 1990 నేపథ్యంలో జరిగిన యదార్ధ సంఘనల స్పూర్తితో తెరకెక్కింది. ఆనాటి ఉద్యమ పరిస్థితుల్ని తెలంగాణ పల్లెల్లో జరిగిన వాస్తవిక సంఘనటలని మేళవించి ఓ యాదార్ధ చిత్ర రూపంగా ఈ చిత్రాన్ని దర్శకుడు వేణు ఊడుగుల తెరకెక్కించారు. సురేష్ ప్రొడక్షన్స్ డి. సురేష్ బాబు సమర్పణలో సుధాకర్ చెరుకూరి నిర్మించారు.సాయి పల్లవి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో భరతక్కగా ప్రియమణి నటించగా డాక్టర్ అయిన వ్యక్తి ఉద్యమ నాయుకుడు రవన్నగా మారిన వైనాన్ని ఆసక్తికరంగా తెరకెక్కించారు. సినిమా అంతా పూర్తయింది. రిలీజ్ కు రెడీ గత ఏడాది 2021 ఏప్రిల్ 30న ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కరోనా కారణంగా రిలీజ్ వాయిదా పడింది. ఆ తరువాత పెద్ద చిత్రాలు దండయాత్ర మొదలైంది. ఆ తరువాత పాన్ ఇండియా చిత్రాలు బ్యాక్ టు బ్యాక్ థియేటర్లలో సందడి చేయడం మొదలైంది. అయినా ఈ సినిమా ఇంకా రిలీజ్ కావడం లేదని ఈ చిత్రంపై గత కొన్ని నెలలుగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారని ఇప్పటికే సోనిలివ్ ఓటీటీకి సినిమాని అమ్మేశారని ఇక ఈ మూవీ థియేటర్లో రిలీజ్ కావడం కష్టమేనని డైరెక్ట్ సోనీ లివ్ లోనే ఈ మూవీ స్ట్రీమింగ్ కానుందని నక్సలిజం నేపథ్యమే ఈ సినిమాకు ప్రధాన ఆటంకంగా మారిందని రకరకాలుగా వార్తలు వినిపించాయి. అయితే ఇవన్నిటికీ చెక్ పెట్టబోతోంది చిత్ర బృందం. ఫైనల్ గా శుక్రవారం రిలీజ్ అప్ డేట్ ఇస్తున్నామంటూ ఓ పోస్టర్ ని విడుదల చేసింది. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఈ చిత్ర రిలీజ్ డేట్ కు సంబంధించిన అప్ డేట్ ఇవ్వబోతున్నామని ప్రకటించి ఈ మూవీపై వస్తున్న పుకార్లకు చెక్ పెట్టే ప్రయత్నం చేసింది. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో చుట్టూ దళం వుండగా మధ్యలో గన్ పట్టుకుని సాయి పల్లవిని తలపించేలా ఓ యువతి కనిపిస్తున్న తీరు ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. రవన్న (రానా) రచనలకు వీరాభిమానిగా మారి అతన్ని వెతుక్కుంటూ అడివికి వెళ్లిన యువతిగా ఇందులో సాయి పల్లవి నటించింది. జరీనా వాహెబ్ నందితా దాస్ ఈశ్వరీరావు నివేదా పేతురాజ్ సాయి చంద్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## రంగ రంగ వైభవంగా" నుండి కొత్తగా లేదేంటి సాంగ్ రిలీజ్




మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్ మరియు రొమాంటిక్ నటి కేతికా శర్మ తదుపరి రంగ రంగ వైభవంగా చిత్రంలో కలిసి నటించనున్నారు. గిరీశయ్య దర్శకత్వం వహించిన ఈ సినిమా రెండో పాటను ఈరోజు విడుదల చేశారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ సాంగ్, కొత్తగా లేదేంటి మెలోడియస్ గా ఉంది. అర్మాన్ మాలిక్ మరియు హరి ప్రియ తమ గాత్రంతో దానిని మరింత అందంగా తీర్చిదిద్దారు.శ్రీమణి సాహిత్యం వినడానికి చాలా బాగుంది. విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. రొమాంటిక్ ఎంటర్టైనర్గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 1, 2022 న విడుదల కానుంది.

# మళ్లీ ట్రాక్ లోకి వచ్చేసిన మెగా హీరో



మెగా మేనల్లుడు సుప్రీమ్ స్టార్ సాయి ధరమ్ తేజ్ మళ్లీ ట్రాక్ లోకి వచ్చేశారు. న్యూమరాలజీ ప్రకారం తన పేరుని సాయితేజ్గా మార్చుకున్న ఈ యంగ్ హీరో గత ఏడాది దేవా కట్టా తెరకెక్కించిన పొలిటికల్ డ్రామా 'రిపబ్లిక్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ సినిమా రిలీజ్ కు ముందే హీరో సాయి ధరమ్ తేజ్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురయ్యారు. గచ్చిబౌలీలో స్పోర్ట్స్ బైక్ పై వెళు తూ స్కిడ్ కావడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదం తరువాత అపస్మారక స్థితిలోకి వెళ్లిన సాయి ధరమ్ తేజ్ ని స్థానికులు సమీప హాస్పిటల్లో చేర్పించారు.ఆ తరువాత ఆయనని కుటుంబ సభ్యులు అపోలో హాస్పిటల్ కు తలరించి మెరుగైన చికిత్సని అందించారు. ఈ క్రమంలో ఆయనకు మైనర్ ఆపరేషన్ జరిగింది. నెల రోజుల పాటు హాస్పిటల్ లోనే ట్రీట్మెంట్ తీసుకున్న సాయి ధరమ్ తేజ్ ఆ తరువాతే డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి సురక్షితంగా చేరుకున్నారు. అప్పటి నుంచి ఇంటి పట్టునే వుంటూ విశ్రాంతి తీసుకున్నారు. ఇటీవలే కోలుకున్న ఆయన తన 15వ సినిమా సెట్ లోకి అడుగుపెట్టారు. ఈ మధ్య కాలంలో బాగా బరువు పెరిగిన సాయి ధరమ్ తేజ్ ఇటీవల లభించిన టైమ్ లో తన బరువుని తగ్గించుకున్నారట. వర్కవుట్ లు చేస్తూ స్లిమ్ లుక్ లోకి వచ్చేసి ఫిట్ గా మారిపోయినట్టుగా తెలుస్తోంది. ఇటీవల హైదరాబాద్ లో ఫ్యాన్స్ మీట్ ని నిర్వహించారట. ఈ కార్యక్రమంలో సాయి ధరమ్ తేజ్ స్లిమ్గా పూర్తి ఫిట్ నెస్ తో కనిపించారని అని చెబుతున్నారు. ఆయన లుక్ చూసిన ఫ్యాన్స్ ఒక్కసారిగా సర్ ప్రైజ్ అయ్యారట. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఫ్యాన్స్ ఫ్యాన్స్ మీట్ లో పాల్గొని హీరోతో పాటు కలిసి భోజనం చేయడం విశేషం. ప్రస్తుతం సాయిధరమ్ తేజ్ తన 15వ చిత్రంలో నటిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కార్తిక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ సుకుమార్ తో పాటు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంయుక్తంగా నిర్మిస్తోంది. ఈ మూవీతో పాటు సాయి ధరమ్ తేజ్ మరో రీమేక్ చిత్రానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. సముద్రఖని తమిళంలో నటించి కూపొందించిన 'వినోదాయ సితం' చిత్రాన్ని తెలుగులో పవన్ కల్యాణ్ తో రీమేక్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలోని ఓ కీలక పాత్రలో సాయి ధరమ్ తేజ్ కనిపించబోతున్నారు. త్రివిక్రమ్ డైలాగ్స్ స్క్రీన్ ప్లే అందించనున్న ఈ చిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అఫీషయల్ అనౌన్స్ వెంట్ రాబోతోంది.

ఇదిలా వుంటే సాయి ధరమ్ తేజ్ మరో మూడు ప్రాజెక్ట్ లని కూడా లైన్ లో పెట్టినట్టుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఇవి చర్చల దశలో వున్నాయని ఫైనల్ టాక్స్ పూర్తి కాగానే వన్ బై వన్ అనౌన్స్ చేయడం జరుగుతుందట. ఇంత వరకు బ్రేక్ తీసుకున్న సాయి ధరమ్ తేజ్ ఇక పై బ్యాక్ టు బ్యాక్ బ్రేక్ లేకుండా వరుసగా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది.

# లీల భుజంపై సుందరం స్లీపింగ్!

నేచురల్ స్టార్ నాని -నజ్రియా ఫహద్ జంటగా అంటే సుందరానికీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. యంగ్ మేకర్ వివేక్ ఆత్రేయ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు..ప్రచార చిత్రాలు ఆద్యంతం అలరించాయి. సుందరం పాత్రలో నాని..లీల థామస్ పాత్రలో నజ్రియా పోస్టర్లతోనే బోలెడంత ఫన్ క్రియేట్ అయింది.బ్రాహ్మణ యువకుడు-క్రిస్టిమన్ అమ్మాయి మధ్య సాగే లవ్ స్టోరీని ఆద్యంతం కామెడీ ఎంటర్ టైనర్ గా మలుస్తున్నారు. తాజాగా యూనిట్ మరో కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లోనూ సుందరం-లీల మధ్య రొమాంటిక్ యాంగిల్ ని హైలైట్ చేస్తున్నారు.బస్సు జర్నీలో సుందరం..లీల భుజాలపైల కొంటె పరవశంలో మునిపోయాడు. భుజాలపై నిద్రిస్తున్న సుందరాన్ని లీల చేయి అడ్డు పెట్టి తోస్తున్నట్లు కనిపిస్తుంది. పోస్టర్ లో జంట మరింత అందంగా కనిపిస్తుంది. నాని స్మార్ట్ లుక్...నజ్రియా గ్లామర్ తెరను మరింత అందంగా మలచడం ఖాయం.అలాగే పోస్టర్ లో ఎంత చిత్రం అంటూ సాగే మరో లిరికల్ సింగిల్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మే 9న 11.7 గంటలకు ఆ పాటని రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన తొలి సింగిల్ పంచె కట్టు పాటకి శ్రోతల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా రాబోతున్న పాట శ్రోతల్ని మరింత అలరిస్తుందని టీమ్ ధీమా వ్యక్తం చేస్తుంది. సంగీత దర్శకుడిగా తెలుగు ప్రేక్షకుల్లో ఇప్పటికే వివేక్ సాగర్ తన మార్క్ వేసారు. సుందరం పాటలపై అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. మ్యూజిక్ ప్రియుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండానే కంపోజింగ్ ఉందని మేకర్స్ నుంచి ధీమా వ్యక్తం అవుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అన్ని పనులు పూర్తిచేసి జూన్ 10న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నదియా..హర్ష వర్ధన్..రాహుల్ రామకృష్ణ..సుహాస్ తదితరులు నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: నిఖేత్ బొమ్మల్మి...ఎడిటింగ్ రవితేజ గిరిజాల అందిస్తున్నారు.



# శత్రుఘ్న సిన్హా కుటుంబంపై నటి సంచలన ఆరోపణలు



బాలీవుడ్ లెజెండరీ నటుడు..ప్రముఖ రాజకీయవేత్త శత్రుఘ్న సిన్హా కుటుంబంపై నటి పూజా మిశ్రా సంచలన ఆరోపణలు చేసింది. ఓ ఇంటర్వ్యూ వేదికగా లెజెండరీ ఫ్యామిలీపై నిప్పులు చెరిగిన ఘటన సోషల్ మీడియా అంతటా హాట్ టాపిక్ గా మారింది. పూజా మిశ్రా మాట్లాడుతూ...సిన్హా కుటుంబం 17 ఏళ్లుగా నన్ను వేధిస్తుంది. నటిగా ఎదుగుతోన్న క్రమంలో సెక్స్ వర్కర్ గా మార్చేసారు. నాపై క్షుద్ర పూజలు చేయించి శృంగార పనులకు బానిస అయ్యేలా తయారు చేసారు. అటుపై వ్యభిచార రాకెట్ ముఠాలోకి నెట్టారు. ఇదంతా ప్రీ ప్లాన్డ్ గా సిన్హా కుటుంబం చేసింది. మానాన్న..శత్రుఘ్న సిన్హా చిన్న నాటి నుంచి స్నేహితులు. నాన్న సిన్హా కుటుంబానికి కోట్లలో అప్పులిచ్చారు. ఆ విశ్వాసం కూడా లేకుండా నన్ను ఆ కుటుంబ అన్ని రకాలుగా వాడుకుంది. శత్రుఘ్న సిన్హా..అతని భార్య పూనమ్ సిన్హా కీలు బొమ్మలా చేసి ఆడుకున్నారు అని ఆరోపించారు.ఇంకా ఆమె మాట్లాడుతూ... నా ఎదుగుదలని చూసి ఓర్వలేకపోయారు. ఒక రోజు శత్రుఘ్న సిన్హాకి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పడానికి ఇంటికి వెళ్తే పూనమ్ చేతబడి చేయించిన తినుబండారాలు తినిపించింది. తర్వాత నా శరీరం అదుపు తప్పింది. ఇలా ప్రతీసారి నాపై బ్లాక్ మ్యాజిక్ ప్రయోగించి సెక్స్ లో పాల్గొనేలా చేసారు.నా కన్యాత్యాన్ని అమ్మి ఫ్యాషన్ డిజైనర్ గానే ఉండిపోవాల్సిన తన కుమార్తె సోనాక్షి సిన్హాని హీరోయిన్ ని చేసారు. పూనమ్ మహానటి. బాలీవుడ్ లో వేశ్యలు మాత్రమే పనిచేస్తారని నాన్న దగ్గర అనేది. ఆ కారణంగానే సినిమాల్లోకి తాను అడుగుపెట్టలేదని అనేది. మరి ఇప్పుడెందుకు తన కుమార్తె సోనాక్షిని హీరోయిన్ ని చేసినట్లు? ఆ కుటుంబ చేసిన పనులకే నాకింకా పెళ్లి కాలేదు. నా జీవితాన్ని ఆ కుటుంబం సర్వనాశనం చేసిందని సిన్హా కుటుంపై మండిపడింది. మరి ఈ ఆరోపణలపై శత్రుఘ్న సిన్హా కుటుంబం ఎలా రియాక్ట్ అవుతుందన్నది చూడాలి.పూజా మిశ్రా విషయానికి వస్తే బిగ్ బాస్ -5వ సీజన్ తో బాలీవుడ్ లో పాపులర్ అయింది. ఆమె బాలీవుడ్ లో కాంట్రవర్సీ క్వీన్ గా పేరుంది. ఇలాంటి ఆరోపణలు చేయడం ఆమెకి కొత్తేం కాదు. ఆమెపై పలు పోలీస్ కేసులు సైతం ఉన్నాయి. బాలీవుడ్ లో పేరున్న వ్యక్తులపై ఇలాంటి ఆరోపణలు చేసి మీడియా అటెన్షన్ డ్రా చేస్తుందని పలు మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. కేవలం పబ్లిసిటీ కోసమే ఇలాంటి అర్ధం లేని ఆరోపణలు చేస్తుందని రాసుకొస్తున్నాయి.

## సర్కారు వారి" నుంచి మాస్ డ్యూయెట్ కి డేట్ ఫిక్స్.!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" భారీ అంచానాలు నెలకొల్పుకొని రిలీజ్ కి సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక్కో బిగ్ అప్డేట్ ని రివీల్ చేస్తూ మరింత హైప్ ని పెంచుకుంటూ వెళ్తుండగా ఫైనల్ గా ఈ సినిమా నుంచి మరో మోస్ట్ అవైటెడ్ మాస్ సాంగ్ రిలీజ్ కి మేకర్స్ ఇప్పుడు డేట్ ఫిక్స్ చేసారు.మహేష్ మరియు కీర్తి సురేష్ లపై ఒక స్పెషల్ పోస్టర్ ని రిలీజ్ చేసి దీనిని ఈ మే 7న సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ నాడు రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. మరి ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు. అలాగే మే 12న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కాబోతుంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com